కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 13 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 6 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



## బెంగాల్‌లో వక్ఫ్ చట్టం అమలు కాదు

నిరసనల నేపథ్యంలో సీఎం మమత వెల్లడి 2



## డిజిటల్ పేమెంట్స్‌కు అంతరాయం

సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు 2



# నింగికేగిన వనజీవి

ప్రపంచానికి పచ్చదనం ప్రాధాన్యతను చాటిన రామయ్య

వనజీవి రామయ్య మృతికి కేసీఆర్, భట్టి, పొంగులేటి సంతాపం

హైదరాబాద్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్) ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ..మిగతా 2లో



## వనజీవి మృతికి ప్రధాని సంతాపం

2

# కాంగ్రెస్ పాలనతో... ప్రజా జీవితంలో పెను మార్పులు

ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు

ట్వీట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్) తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో ..మిగతా 2లో



# గచ్చిబౌలి భూములు... ప్రభుత్వానివేనన్న సుప్రీం

ప్రైవేట్ పరం కాకుండా 400 ఎకరాలు కాపాడాం

కంచె గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం

పక్ష పార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్) ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిరదని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టులో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా, విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ ప్రక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం ..మిగతా 2లో

# గవర్నర్లకు ఆ అధికారం లేదు

## గవర్నర్లకు బిల్లులను తొక్కిపెట్టే అధికారం లేనే లేదు

- రెండోసారి పంపినా ఆమోదం తెలుపని బిల్లులను ఆమోదించినట్లుగా భావించాలన్న సుప్రీం
- అత్యధికంగా నెల రోజుల్లోగా బిల్లులను గవర్నర్ ఆమోదించాలి
- గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలి
- స్పందన లేకుంటే రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చు
- రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదు

హైదరాబాద్ ఏప్రిల్ 12 (నిఘా న్యూస్): పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసనం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే ..మిగతా 2లో



# ఏపీలో ఇంటర్ ఫలితాలు విడుదల

మే 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు



అమరావతి ఏప్రిల్ 12(నిఘా న్యూస్) ఏపీ ఇంటర్ ఫలితాలను మంత్రి నారా లోకేశ్ విడుదల చేశారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత సాధించగా రెండో ఏడాదిలో 83 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ గత పదేళ్లలో అత్యధిక ఉత్తీర్ణత శాతం ఈ ఏడాది నమోదైందని పేర్కొన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ కాలేజీల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఇంటర్‌లో మంచి ఫలితాలు వచ్చేందుకు అధ్యాపకులు, సిబ్బంది కృషి చేశారని కొనియాడారు. ఇంటర్ తొలి ఏడాది ఫలితాల్లో 85 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు అగ్రస్థానం దక్కింది. రెండో ఏడాది ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణతతో కృష్ణా జిల్లాకు ప్రథమ స్థానం లభించింది. తొలి ఏడాది ఫలితాల్లో 54 శాతం ఉత్తీర్ణతతో చిత్తూరు జిల్లాకు చివరి స్థానం వచ్చింది. రెండో ఏడాది ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి జిల్లా ఆఖరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్ట్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి రిలీజ్ అయ్యాయి. ఈ పరీక్షల్లో పదేళ్లలో కంటే అత్యధిక శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యింది. శనివారం ఉదయం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ..మిగతా 2లో



## బీఆర్ఎస్ సభకు అనుమతి ఎందుకివ్వరు?

పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్ 2

# వైభవంగా హనుమత్ శోభాయాత్ర

హనుమాన్ జయంతి సందర్భంగా

గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ వరకు యాత్ర

ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సీపీ సీవీ ఆనంద్

తాడ్‌బండ్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా



హైదరాబాద్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్) గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ..మిగతా 2లో

# సిద్దిపేటలోనే... పది వేల ఎకరాల్లో పంట నష్టం

వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు

2





## విజయశాంతి దంపతులకు బెదిరింపులు

2

ఇద్దరినీ లేపేస్తామని హెచ్చరికలు

చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

## కాంగ్రెస్ పాలనతో...
# ప్రజా జీవితంలో పెను మార్పులు

మొదటి పేజీ తరువాయి...

ప్రజలు తీవ్రంగా ద్రవ్యోల్బణ భారం ఎదుర్కొనాల్సి వచ్చిందని, ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకిన సందర్భాలు తరచూ చూశామని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, సాధారణ ప్రజానీకాన్ని కేంద్రీకరించి అమలు చేస్తున్న విధానాలు తక్షణ ఉపశమనం కలిగించాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపేర్కొన్న పలు కీలక కార్యక్రమాలు ఇప్పటికే అమల్లో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి ఆర్థిక భారం తగ్గించడం సాధ్యమైంది. గ్యాస్ సిలిండర్ ధరలు దేశవ్యాప్తంగా పెరుగుతున్న సమయంలో, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వినూత్నంగా నిలిచింది. ఇళ్లకు ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్ ఇవ్వడం ద్వారా మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు భారం తగ్గింది. ఆరోగ్య సంరక్షణలో అద్భుతమైన పరిష్కారంగా, సామాన్య ప్రజలకు వైద్య ఖర్చులను భరించే అవకాశం. ఇప్పటికే ఉన్న రేషన్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, అధిక నాణ్యత కలిగిన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా పోషకాహార భద్రతను పెంచారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ టీ-÷%-%వడే చివర్లో, ఇది మార్పు..!! ఇది ప్రజల ప్రభుత్వం. అంటూ తన ప్రభుత్వ తీరును గర్వంగా ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గ విధంగా చర్యలు తీసుకుంటామని, ఇది సరళమైన హామీ కాదని %శ్రీ% అమలులోనే చూపిస్తున్నామని తెలిపారు.

# డిజిటల్ పేమెంట్స్‌కు అంతరాయం

### సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు

హైదరాబాద్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్) డిజిటల్ పేమెంట్ సర్వీసులకు అంతరయాం ఏర్పడిరది. యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సిస్టమ్ మొరాయించిన నేపథ్యంలో ఆన్‌లైన్ కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, హౌటళ్ల వద్ద యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయి. ఒకవేళ పేమెంట్ చేసినా ఎర్రర్ అని లేదా పెండిరగ్ అని చూపించాయి. దేశవ్యాప్తంగా యూపీఐ సమస్యలు వచ్చినట్లు- సోషల్ మీడియా యూజర్ల ద్వారా తెలిసింది. డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ ద్వారా యూఐపీ పేమెంట్ సమస్యలు వెల్లడయ్యాయి. ఆ వెబ్‌సైట్ ప్రకారం శనివారం మధ్యాహ్నం వేళ పేమెంట్స్ సమస్యలు తీవ్రంగా వచ్చినట్లు- తెలుస్తోంది. పేమెంట్స్ చేయడంలో సుమారు 66 శాతం మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 34 శాతం మందికి ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం కష్టంగా మారింది. చాలా వరకు బ్యాంకులు, యాప్‌ల్లో ఈ సమస్య తలెత్తింది. అయితే ఏ కారణం చేత యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయో ఇంత వరకు స్పష్టం కాలేదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కానీ దిగ్గజ యూపీఐ ప్లాట్‌ఫామ్స్ కానీ దీనిపై వివరణ ఇవ్వలేదు.

# ఏపీలో ఇంటర్ ఫలితాలు విడుదల

మొదటి పేజీ తరువాయి...

మంత్రి నారా లోకేష్ ఏపీ ఇంటర్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి అత్యధికంగా పాస్ పర్సంటేజ్ నమోదు అవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా,రెండో సంవత్సరంలో 83 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొందారు. ప్రతీఏడు లాగే ఈ ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో బాలికదే పై చేయిగా నిలిచింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలురు 64 శాతం ఉత్తీర్ణత పొందారు. అలాగే ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 81 శాతంతో బాలికలు ఉత్తీర్ణత పొందగా, బాలురు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డు కీలక సమాచారం ఇచ్చింది. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై ఇంటర్ బోర్డు అధికారులు ముఖ్య ప్రకటన చేశారు. మే 12 నుంచి ఏపీ ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ జరుగనుంది. మే 12 నుంచి 20 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు సప్లెమెంటరీ పరీక్షల కోసం ఫీజు చెల్లించాల్సిందిగా బోర్డు తెలిపింది. ఏప్రిల్ 22 వరకు చివరి తేదీగా ప్రకటించింది. అలాగే సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగనున్నాయి. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి ఆందోళన పడకుండా, సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని అధికారులు కోరారు.

# గవర్నర్లకు ఆ అధికారం లేదు

మొదటి పేజీ తరువాయి...

అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష్ట గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యాంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండిరగ్ బిల్లులు ఆమోదించి నట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

# నింగికేగిన వనజీవి





మొదటి పేజీ తరువాయి...

మంత్రి పొంగులేటి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నత మైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన, తెలంగాణకు హరితహారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తు తరాలకు మనం అందించే సంపద హరిత సంపదే కావాలని, భౌతిక ఆస్తులు కావని పునరుద్ఘాటించారు. పచ్చని అడవులను ధ్వంసం చేస్తూ, వన్యప్రాణులకు నిలువనీడ లేకుండా ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న పర్యావరణ వ్యతిరేక ధోరణులను నిలువరించడానికి, వర్తమాన పరిస్థితుల్లో వేలాది వనజీవి రామయ్యల అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. వనజీవి మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణ వేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేసారు. శోకంలో మునిగిన వారి కుటుంబ సభ్యులకు అభిమానులకు పర్యావరణ పరిరక్షకులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వనజీవి రామయ్య మృతి రాష్ట్రానికి, దేశానికి తీరని లోటని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆయన జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి అని చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కోటి మొక్కల ప్రధాత మృతి ప్రకృతి ప్రేమికులకు తీరని లోటని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వనజీవి రామయ్య ఖమ్మం జిల్లా ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పారని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. వనజీవి మృతిపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ వద్దిరాజు రవిచంద్రం సంతాపం వ్యక్తంచేశారు. పద్మశ్రీ వనజీవి రామయ్యను కోల్పోవడం చాలా బాధాకరమని మాజీ ఎంపీ సంతోష్ కుమార్ అన్నారు. చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు తన జీవితాన్ని అంకితం చేసిన నిజమైన ప్రకృతి యోధుడని చెప్పారు. రామయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనజీవి మృతిపట్ల సిద్ధిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంతాపం తెలిపారు. ప్రకృతి ప్రేమికుడు, హరిత స్వాప్నికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి దరిపెల్లి రామయ్య మృతి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వృక్షో రక్షతి రక్షితః అన్న సిద్ధాంతాన్ని త్రికరణశుద్ధిగా ఆచరించి, మొక్కలను బిడ్డలవలే పెంచారు. ఇంటిపేరునే వనజీవిగా మార్చుకొని కోట్లాది మొక్కలకు ప్రాణం పోశారు. పర్యావరణ హితమే తన ఊపిరిగా భావించిన ఆయన, ఆరోగ్యం సహకరించకున్నా మొక్కలు నాటే ఉద్యమాన్ని మాత్రం ఆపలేదు. వారి జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య నేడు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.

## వనజీవి మృతికి
# ప్రధాని సంతాపం

న్యూఢిల్లీ ఏప్రిల్12(నిఘా న్యూస్) పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య మృతిపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సుస్థిరత కోసం గళం వినిపించిన వ్యక్తిగా రామయ్య గుర్తుండిపోతారని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలుగులో పోస్టు చేశారు. లక్షలాది మొక్కలు నాటడానికి, వాటిని రక్షించడానికి రామయ్య తన జీవితాన్ని అంకితమిచ్చారు. ఆయన అవిశ్రాంత కృషి.. ప్రకృతి పట్ల గాఢమైన ప్రేమనూ, భవిష్యత్ తరాలపట్ల బాధ్యతను ప్రతిబింబిస్తాయి. ఆయన చేసిన కృషి.. యువతలో మరింత సుస్థిరమైన హరిత గ్రహాన్ని నిర్మించాలనే తపనను ప్రేరేపిస్తూనే ఉంటుంది. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఓం శాంతి' అంటూ రాసుకొచ్చారు.

## బీఆర్ఎస్ సభకు అనుమతి
# ఎందుకివ్వరు

### పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైన సభ ఇది
### ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్) 2025 సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి కీలకమని పేర్కొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హన్మకొండ సమీపంలోని ఎల్కతుర్తిలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు ఇప్పటివరకు పోలీసులు అనుమతులు ఇవ్వలేదని ఆరోపించారు. మార్చి 28న అనుమతికి దరఖాస్తు చేసినప్పటికీ ఇంకా ప్రతిస్పందన లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బీఆర్ఎస్ పార్టీ నిలిచిందని, రాష్ట్రం రూపుదిద్దుకునే దశలో పుట్టిన ఈ పార్టీ ఇప్పటికి అరవై లక్షల సభ్యులను కలిగి ఉందన్నారు. రజతోత్సవం ప్రభుత్వానికి విరుద్ధంగా నిర్వహించే సభ కాదు, ఇది మేం ప్రతి సంవత్సరం జరుపుకునే వార్షికోత్సవ సభ మాత్రమేనని స్పష్టం చేశారు.బస్సుల కోసం ఇప్పటికే 10 కోట్లను చెల్లించామని, ఈ సభ అనంతరం ఏడాది పాటు రజతోత్సవ కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. కంచె గచ్చిబౌలి భూముల వివాదాన్ని ప్రస్తావించిన కేటీ-ఆర్, ఆ భూములను ఎవరైనా కొనుగోలు చేస్తే మేము అధికారంలోకి వచ్చాక తిరిగి రికవరీ చేస్తాం అని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పెద్ద ఫేక్‌గా అభివర్ణించిన కేటీఆర్, ఆయన బదులుగా అపరిచితుడు అని విమర్శించారు. తమ హయంలో ప్రభుత్వ సంస్థలు భూములు అమ్మాయని అంగీకరించిన కేటీఆర్, ప్రస్తుతం బ్రోకర్ల చేతిలో భూములు అమ్ముబడుతున్నాయంటూ ఆరోపించారు. పదివేల కోట్ల రుణం కోసం రూ.170 కోట్లు బ్రోకర్ కమిషన్ చెల్లించారని, బీజేపీ ఎంపీ , బొంబాయి బ్రోకర్ కలిసి తాకట్టు పెట్టారని ఆరోపించారు. మూసీ నదిపై జరుగుతున్న అభివృద్ధి పనులను అడ్డుకునేలా ప్రజలను దారి తప్పిస్తున్నారని, ఈ ప్రాజెక్టు వెనక లక్షా 50 వేల కోట్ల అవినీతి దాగి ఉందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతికి కళ్లెం వేసే శక్తి బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ వేరేవేరు అని అనుకుంటే విచారణకు ఆదేశించండి అంటూ సవాల్ విసిరారు.



# వైభవంగా హనుమత్ శోభాయాత్ర

మొదటి పేజీ తరువాయి...

ఈ యాత్ర కొనసాగుతుంది.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కాగా ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్,ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే, గత మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడిరచింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మరింది.

## విజయశాంతి దంపతులకు
# బెదిరింపులు

హైదరాబాద్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్) కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. నాలుగు ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటెంట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడిరది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్ లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈ క్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మీ ఇద్దరినీ చంపేస్తా - రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్, ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చి మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్ స్పందించక పోవడంతో, చివరికి డబ్బులు ఇవ్వకపోతే నిన్ను, నీ భార్య విజయశాంతిని రోడ్డు మీదికి ఈడుస్తా, ఇద్దరినీ చంపేస్తానంటూ చంద్రశేఖర్ బెదిరింపులకు దిగాడు. దీంతో విసిగిపోయిన విజయశాంతి దంపతులు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు చంద్రశేఖర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గచ్చిబౌలి భూములు...
# ప్రభుత్వానివేనన్న సుప్రీం

మొదటి పేజీ తరువాయి...

అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కేటీఆర్ నోటికొచ్చినట్లుగా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీకి ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీ-జీఐఐసీలో పడ్డాయని వివరించారు. ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో కంచ గచ్చిబౌలి భూములు హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

# బెంగాల్‌లో వక్ఫ్ చట్టం అమలు కాదు

కోల్‌కతా ఏప్రిల్ 12(నిఘా న్యూస్) వక్ఫ్ సవరణ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం విస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో హింసాత్మక నిరసనల నడుమ మమత ఈ ప్రకటన చేశారు. ఆ చట్టాన్ని కేంద్రం చేసిందని, సమాధానాలను కేంద్రం నుంచే కోరాలని మమత అన్నారు. అన్ని మతాల ప్రజలకు నా మనవి, దయచేసి ప్రశాంతంగా ఉండండి, సంయమనంతో వ్యవహరించండి. మతం పేరిట ఎటువంటి మత వ్యతిరేక చర్యలకూ దిగకండి. ప్రతి మానవ ప్రాణం విలువైనది రాజకీయాల కోసం అల్లర్లను ప్రేరేపించకండి. అల్లర్లను ప్రేరేపించేవారు సమాజానికి హాని చేస్తున్నారని మమత 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త చట్టంపై శుక్రవారం నిరసనలు వెల్లువెత్తినప్పుడు మాల్డా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో దౌర్జన్య సంఘటనలు ప్రజ్వరిల్లగా పోలీసు వ్యాన్లతో సహా అనేక వాహనాలకు నిప్పు పెట్టారు, భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు, రోడ్లపై అవరోధాలు ఏర్పాటు చేశారు. అనేక మందిని ఆగ్రహానికి గురి చేసిన ఆ చట్టాన్ని మేము చేయలేదని గుర్తు ఉంచుకోండి. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. కనుక మీకు కావలసిన సమాధానానికి కేంద్ర ప్రభుత్వాన్నే అడగండి' అని సీఎం అన్నారు.ఈ విషయమై మా వైఖరిని మేము స్పష్టం చేశారు. మేము ఆ చట్టాన్ని సమర్థించడం లేదు. మన రాష్ట్రంలో ఆ చట్టం అమలు జరగదు. మరి అల్లర్లు దేని గురించని ఆమె అన్నారు. అల్లర్లను ప్రేరేపించే వారిపై చట్టపరమైన చర్య తీసుకోనున్నట్లు మమత స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం మతాన్ని దుర్వినియోగం చేయజూస్తున్నారు. వారి మాటలకు లొంగకండని ఆమె అన్నారు. వక్ఫ్ చట్టం బెంగాల్‌లో అమలు చేయబోమని పునరుద్ఘాటించారు. నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి రోడ్లను దిగ్బంధించారు. వారిని ఆపడానికి ప్రయత్నించిన భద్రతా సిబ్బందిపై రాళ్లతో దాడులు చేయగా హింసాత్మక పరిస్థితి నెలకొంది. దీంతో 110 మందికి పైగా నిరసనకారులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ఈ నేపథ్యంలో మమత ఎక్స్ వేదికగా స్పందించారు. కాగా శుక్రవారం నుంచి కొనసాగుతోన్న నిరసనలపై భాజపా విమర్శలు గుప్పించింది. ఆందోళనలను అదుపులోకి తీసుకురావడానికి అవసరమయితే కేంద్ర సహాయం తీసుకోవాలని సూచించింది. ఇది నిరసన చర్యగా కనిపించట్లేదని, సమాజంలోని ఇతర వర్గాలలో గందరగోళాన్ని వ్యాప్తి చేయడానికి కొన్ని అవాంఛనీయ శక్తులు చేస్తున్న ప్రయత్నాలని మండిపడింది.

# సిద్దిపేటలోనే పది వేల ఎకరాల్లో పంట నష్టం

### వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు
### పంటపొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట ఏప్రిల్ 12(నిఘా న్యూస్) రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అర్ధెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు పంటపెట్టుబడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు. మొత్తం రూ.14 వేల కోట్లను ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి రూ.6 వేలు ఉంటే కేసీఆర్ రూ.10వేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. వాటికి ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు- అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు- గుర్తించాం. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. కేసీఆర్ ప్రభుత్వంలో అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటులో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానా కాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ జయంతి వాల్ పోస్టర్ విడుదల

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఏప్రిల్ 14 వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో అంబేద్కర్ 134 వ జయంతి సభ వాల్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మెన్ అంకేశ్వరపు రాంచందర్ రావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, డివియంసి సభ్యులు చుంచు రాజేందర్, యంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు, కమీటి వైస్ చైర్మన్ గద్దల సుకుమార్ మాదిగ, యంఎస్పి జిల్లా అధ్యక్షులు,కమిటి వైస్ చైర్మన్ బండారి సురేందర్ లు మాట్లాడుతూ హనుమకొండ పట్టణ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలాంకరణ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ భవన్ లో జయంతి సభ నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలు, సకాలంలో హాజరై అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డి డి శ్రీలత, అనిల్ తదితరులు పాల్గోన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి న ఎమ్మెల్యే పట్లోళ్ల



**నిజాంపేట్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మండల పరిధిలోని నాగ్ధార్ మరియు బాచేపల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక వ్యవసాయ కేంద్రం సంఘం ద్వారా యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతుల పండించిన చివరి గింజల వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏళ్ల వేళల అండగా ఉంటూ రైతులకు కావలసిన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీ ద్వారా అందిస్తున్నాం అని, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నామని రైతులకు సన్న వడ్లకు 500 బోనస్ ఇవ్వడంతో సన్న వడ్లను రైతులు పండించడానికి ఆసక్తి చూపుతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. సాధ్యమయ్యేంతవరకు సన్న వడ్లను పండించేందుకు రైతులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు శంకర్ గౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, గోలి రాములు సెట్, రమేష్ చౌహాన్,రఘుపతి రెడ్డి, మల్లొడ్డి తుకారాం, వీర్ శెట్టి, రాపర్తి రవి,శ్రీకాంత్ తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన పోచారం నేతలు



**ఘట్ కేసర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడానికి యువత బిజెపిలో చేరడానికి ముందుకు వస్తున్నారని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ అధ్యక్షుడు ననావత్ సురేష్ నాయక ఆధ్వర్యంలో శనివారం ఈటల రాజేందర్ నివాసంలో ఆయన చేతుల మీదుగా కాషాయం కండువా కప్పుకొని బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ భారత దేశం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన చేస్తున్నటువంటి అభివృద్ధికి ఆకర్షితులై యువత పార్టీలోకి వస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్, రేతి వెంకటేష్, శ్రీకాంత్, జయవర్ధన్, వేణు, రవికుమార్, శ్రీనివాస్, నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ పూజలు

### హనుమాన్ జయంతి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ గీత



**చిలుకా నగర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ లోని ఎన్ జి ఆర్ ఐ అభయాంజనేయ స్వామి పూజ కార్యక్రమంలో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు కార్పొరేటర్ బండాల గీతను ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ సీనియర్ నాయకులు కొక్కొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం: తోటకూర వజ్రేష్

**ఘట్ కేసర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి నడుము బిగించి కదలి రావాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నరసింహ కాలనిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుండి జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అంటూ పాదయాత్రను ప్రారంభించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులను కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ఎదుర్కొక తప్పడం లేదన్నారు. ఇకనైనా రాజ్యాంగాన్ని కాపాడుకోవడంకోసం యువత కదలాలని ఆయన సూచించారు. అహింసా, శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మా గాంధీని స్మరించుకుందాం, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు. గత కొన్ని రోజులుగా స్వతంత్ర




సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పట్ల పార్లమెంట్ లో చులకన చేసి మాట్లాడిన విషయాలను ప్రజాలకు తెలపడానికి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ వీర్ల అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేష్ యాదవ్, పోచారం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్ గౌడ్, సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, గణపురం మాజీ సర్పంచ్ ననావత్ రూప్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంతం శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోర్త్రాయిపల్లిలో గావ్ చలో బస్తీ చలో కార్యక్రమం

### మండల మజీ ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ



**ముస్తాబాద్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని మొర్రాయిపల్లి గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ఇన్చార్జిగా బిజెపి ముస్తాబాద్ మాజీ ప్రధాన కార్యదర్శి కోల కృష్ణగౌడ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తర్వాత గ్రామ పంచాయతీ సందర్శించారు. బస్టాండ్ కూడలిలో గ్రామ ప్రజలతో కలిసి పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలను వారికి వివరించారు. చాలా సంవత్సరాలనుండి భారతీయ జనతా పార్టీకి అండగా ఉంటు సహకరిస్తున్న సోమ దుర్గయ్య, గూడ బాలిరెడ్డి లను సన్మానించారు. తదనంతరం శక్తి కేంద్రం ఇంచార్జ్ గూడ బాల్ రెడ్డితో ఛాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొని పార్టీ బలోపేతంపై పలు అంశాలపై చర్చించడం జరిగిందని కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ బాలిరెడ్డి, నవీన్ గౌడ్, బోయిని వేణు, గూడ మహేష్, లక్కిడి వర్షవర్ధన్,బాలాజీ, శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు వరి వెంకటేష్, లింగంపెల్లి వెంకటేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో కాంగ్రెస్ నేతల రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

### టీపీసీసీ పిలుపు మేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ పరిధిలోని శాంతినగర్, న్యూ శాంతినగర్ కాలనీ లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డితో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చ గొడుతుందన్నారు. డివిజన్ స్థాయి,బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, కోర్డినేటర్ బజారు జగన్నాథ్ గౌడ్, లూకాస్, తుమ్మల దేవి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, అలీం, కాజా మౌలానా, సుధాకర్ పోలిశెట్టి, నవీన్ యాదవ్, గోవింద్ కుమార్, రాజేందర్ రెడ్డి, వర్కాల మదన్ గౌడ్ ,కడప నర్సింగ్ ,వెంకటేష్ సెట్, గౌరిగే జంగీర్, గౌరిగే మహేష్, మా శెట్టి రాఘవేంద్ర, పూజారి హనుమంతు, నాగారం వెంకటేష్,విజయ్ కుమార్, సతీష్ ముదిరాజ్, సత్తి సత్యనారాయణ, అలుగుల భాస్కర్, బాకారం అరుణ్,




అనిల్ కుమార్, జనగాం రామకృష్ణ, చిట్టపు రాంరెడ్డి, తుమ్మల రాజేందర్ రెడీ,బొడిగె మల్లేష్, అన్వర్ పాషా, అఫ్జల్, వహీద్, సుబ్బారెడ్డి, భీమయ్య, వెంకటేష్, తిరుపతి, రేణుక,అనిత, మమత, ఇందిరా రాణి, విజయలక్ష్మి, అశ్విని, కవిత, కళ్యాణి, శోభ, పిరాంబి. మల్లికార్జున్, మధుసూదన్ రెడ్డి, మస్తాన్, వాజిత్, రాంరెడ్డి, సల్ల రాజిరెడ్డి, ఉప్పల్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రశాంత్ రెడ్డి, బజార్ నవీన్ గౌడ్, బచ్చు రామ్,చంద్రశేఖర్ రెడ్డి, మీనంపెల్లి కిషోర్, శివాజీ, జెన్ని రవి,మహేందర్ రెడ్డి, సాయి, వంశి గౌడ్, మోహన్,తీగ గిరి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి పట్టం కట్టిన శ్రీమద్రామాయణం

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**బేతంచెర్ల, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ప్రజల అభిమతం మేరకే దశరథుడు శ్రీరాముడిని రాజుగా ప్రకటించాడని, అలాగే సగర చక్రవర్తి కుమారుడైన అసమంజుడు రాజు కావడాన్ని ప్రజలు అంగీకరించని పక్షంలో ప్రజాభిప్రాయానికి విలువనిచ్చి తండ్రి అయిన సగరుడు తన కుమారుడిని రాజ్యం నుండే తరిమి వేశాడని, ప్రజాస్వామ్యం విలువను చాటిన సద్గ్రంథం శ్రీమద్రామాయణం అని, అందుకే యుగాలు మారినా తరాలు మారినా శ్రీమద్రామాయణానికి అంతటి ఆదరణ అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బేతంచెర్ల మండలం, వీరాయిపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శ్రీమద్రామాయణంపై వివరించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం, మహాభారతం,



భగవద్గీతలపై జి.భానోజీరావు చేసిన ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకులు చంద్రశేఖర్, పురోహితులు యంబాయి పవనయ్య, పూజారి తిరుమలేశ్వర రెడ్డి, భజన మండలి సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్ రెడ్డి, సుంకన్న, యం.శ్రీనివాసులు రెడ్డి, హనుమంతు రెడ్డి, యు.శ్రీనివాసులు రెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, యం. చిన్నస్వామి రెడ్డి, యం. రామేశ్వర రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో మాతృ మూర్తులు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్ ను విజయవంతం చేయండి

### పార్టీ శ్రేణులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపు



**మల్లాపూర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ పిలుపుమేరకు చలో వరంగల్ బహిరంగ సభ ఉప్పల్ నియోజకవర్గం స్థాయి సన్నాక సమావేశం శనివారం మల్లాపూర్ లో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు అధినేత కేసిఆర్ పిలుపుమేరకు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలని వారు దిశా నిర్దేశం చేశారు. సమావేశానికి మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, చిలుకా నగర్ కార్పొరేటర్ గీత, నాచారం కార్పొరేటర్ శాంతి, మీర్పేట్ ఎస్ బి కాలనీ కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర బి ఆర్ఎస్.నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి,పసుల ప్రభాకర్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సాయి జన్ శేఖర్, నాయకులు డాక్టర్ బి.వి.చారి, కాలేరు జై నవీన్ పిల్లి నాగరాజు, జెట్టా కిషోర్, ఉద్యమకారులు షేర్ మణెమ్మ, మేకల ముత్యంరెడ్డి, నేర్ధం భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ జయంతి సందర్భంగా, పీసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్ రెడ్డి బాలాపూర్, దేవతలగుట్ట, కొత్తపేట్, వెంకటాపురం గ్రామాలలో ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు వంగటి మధుసూదన్ రెడ్డి, సంరెడ్డి నారాయణరెడ్డి సంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, యెల్మేటి చలపతి రెడ్డి ఇరువెంటీ సురేష్, ఇరువెంటీ వీరేష్, టేకులు శశిధర్ రెడ్డి, రామస్వామి ఆంజనేయులు, రాజేష్ ఠాకూర్ సిల్వేరి సాంబశివ, జె రాజు, జే శ్రావణ్, మల్లేష్ యాదవ్, విజయ్, శ్రీను, సంజు సింగ్ దండు విజయ్, దండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

*–బాలాపూర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):*

# హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



**రుద్రారం, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని వివిధ కాలనీలలో గల దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విజయోత్సవ ర్యాలీలలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో మాజీ ఎంపీపీ గాయత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ విజయోత్సవ ర్యాలీ, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. భగవంతుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్చెరు సీఐ వినాయక్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, రుద్రారం మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, నరసింహారెడ్డి, వెంకన్న, హనుమాన్ భక్తులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగాపురంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**పెబ్బేరు, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి ఆధ్వర్యంలో శనివారం హనుమాన్, భక్తులు హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్నదాన ప్రసాద కార్యక్రమాలు నిర్వహించి జయంతోత్సవాలు జరుపుకున్నారు. భక్తాంజనేయ స్వామి గుడిలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పులేందర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,సాయి రెడ్డి,శంకర్ రెడ్డి, కేశవరెడ్డి, పెద్దింటి చంద్రయ్య,కావలి చిన్నోడు, బాపనపల్లి రమేష్,రవి సాగర్, బండమీది లక్ష్మన్న,పిట్ట రాములు,పిట్ట నాగేంద్ర,దారపోగు వెంకటేష్, చందు యాదవ్,కావలి పెంటయ్య, రాంపోగు ఆంజనేయులు, పిట్ట మన్నెం, బ్రహ్మయ్య,గడ్డం శేఖర్, నాగరాజు, శ్రీకాంత్, వీరబాబు, సలీం,ఎర్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

# మణికొండలో జగ్జీవన్ రామ్ అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** మణికొండ మున్సిపల్ శివాజీ నగర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్.సంఘం ఆవరణలో స్థానిక వాసి అయిన కే.దేవేందర్ తల్లిదండ్రుల జ్ఞాపకార్ధంగా డాక్టర్.బాబు జగ్జీవన్ రావు, డాక్టర్. అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయించారు. మాజీ సర్పంచ్ యాలాల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి, ముఖ్య అతిథులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ కష్తూరి. నరేందర్,వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, హాజరై, మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం వారికి జ్ఞాపికలను అందజేసిన శాలువా తో సత్కరించిన దేవేందర్.ఈ కార్యక్రమంలో బి.ఆర్.అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రమేష్,మాజీ కౌన్సిలర్,లతగౌడ్ తదితరులు హాజరయ్యారు.

# ఆరాంఘర్ వద్ద ఆటో ట్రాలీ డ్రైవర్స్ అన్నదానం




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి ఆరాంఘర్ వద్ద సీఐటీయూ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్, కాలే రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ సిఐటియు కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి, పిసికే భాస్కర్,జుట్టు రాజు, జగదీష్, చందు నాయక్, మేతరి రమేష్,వినోద్ నాయక్,సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి

### హాజరైన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా.శిల్పారెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతి సందర్భంగా ఉప్పల్ బస్టాప్ దగ్గర ఉప్పల్ డివిజన్ బీజేపీ సెక్రెటరీ ఆడెపు రమేష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిలుగా మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పా రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మజ్జిగ, చల్లని మంచినీళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మార్నేని ఫణీందర్, బిజెపి నాయకులు రావుల బాల కృష్ణ, తీగ విఠల్ రావు ముదిరాజ్, పద్మ, దువ్వల రమేశ్, రెడ్డి గారి దేవేందర్ రెడ్డి, రాజేందర్, సింగారం కార్తీక్, శ్రీధర్ గుప్తా, భాగ్య రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆడెపు రమేష్ మాట్లాడుతూ వేసవికాలం ముగిసే వరకు ప్రతి ఏడు లాగే ఈసారి కూడా చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# మైలార్దేవపల్లిలో ఘనంగా హనుమాన్ జయంతి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతి పురస్కరించుకొని సర్కిల్ పరిధి మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలో శ్రీ ఆంజనేయ స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించిన డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్. పద్మశాలిపురంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదాన వితరణ చేపట్టారు. శ్రీ ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ప్రజలతో సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. మాజీ కౌన్సిలర్ రాముయాదవ్, రఘు,అరుణ్ ముదిరాజ్, క్రాంతి,ఈశ్వర్, వెంకటేష్,పొన్న యాదయ్య,ప్రవీణ్, కే.కిరణ్, కే.జగన్, డి.అనిల్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన మంత్రి సురేఖ



**వరంగల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** వరంగల్ పరిధిలోని 12 డివిజన్ దేశాయిపేట లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం లబ్ధిదారుడు పూర్ణచందర్ ఇంట్లో భోజన కార్యక్రమంలో పాల్గొని సహ పంక్తి భోజనం చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, 12 డివిజన్ కార్పొరేటర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో హనుమాన్ శోభాయాత్ర

### బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**తూప్రాన్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో గత 18 సంవత్సరాలుగా బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి పురస్కరించుకొని శనివారం తూప్రాన్ లోని మహంకాళి దేవాలయం ఆవరణ నుండి డీజే చప్పులతో హనుమాన్ భక్తి గీతాలతో వినాయక్ నగర్ మీదుగా క్రింది వాడకట్టు టాకీస్ రోడ్ నర్సాపూర్ చౌరస్తాలోని శివాజీ చౌక్ మీదుగా బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చెరువుకట్టపై వెలసిన హనుమాన్ దేవాలయం వరకు ర్యాలీగా వెళ్లి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ బైక్ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తూప్రాన్ సిఐ రంగాకృష్ణ, ఎస్సై శివానందంల భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ నాయకులు స్వామి భక్తులు అశేష జన వాహిని పాల్గొని విజయవంతం చేశారు.

# సిద్దిపేటలో కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**సిద్దిపేట, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణతో పాటు అంబేద్కర్ ఆశయాలను గాంధీజీ సిద్ధాంతాలను కాపాడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని సిద్దిపేట జిల్లా, నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. శనివారం సిద్దిపేట నియోజకవర్గ పరిధిలోని నంగునూర్, అక్కనపల్లి, కోదండ రాజపల్లి సిద్దిపేట అర్బన్ పరిధిలో బూరుగుపల్లి, చిన్న కోడూరు, రామంచ, చంద్లపూర్ గ్రామాలలో రాజ్యాంగ పరిరక్షణ యాత్రను విజయవంతంగా కొనసాగించుటకు సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలతెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ, రాజ్యాంగ పరిరక్షణ అవశ్యకతను తెలియ చేస్తూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను వివరిస్తూ గాంధీజీ సిద్ధాంతాలను గుర్తుచేస్తూ కొనియాడారు. రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను కేంద్రలో అధికార పార్టీ బీజెపి నాయకులు అంబేద్కర్ ను అవహేళన చేస్తున్న వారికి త్వరలోనే ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ ద్వారా ప్రజల లో చైతన్యం పెరిగిందని పాదయాత్రలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నందుకు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పట శంకర్, పీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, రాజబాహదూర్ రెడ్డి, ఇమ్రాన్, రాజేశ్వర్ రావు, కర్ణాకర్ రెడ్డి,



కొండం రాజపల్లి అధ్యక్షులు శ్రీకాంత్, కరెడ్ల వెంకట్ రెడ్డి, సిద్దిపేట అర్బన్ మండలం అధ్యక్షులు బిక్షపతి, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, దాస అంజన్న, మార్కసతీష్, మీసం మహేందర్, షాబుద్దీన్, యూత్ కార్యదర్శి ఏరాబోలు రాజి రెడ్డి,కిసాన్ సెల్ నాయకులు జనార్దన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సత్యనారాయణ, కవిత, యూత్ నాయకులు ప్రతాప్, రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయం

### మీర్పేట్ సీఐ నాగరాజు

**బాలాపూర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** బాలాపూర్ చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని మీర్పేట్ ఆర్యవైశ్య సంఘాన్ని మీర్పేట్ ఇన్స్పెక్టర్ నాగరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్ గుప్తా మాట్లాడుతూ చలివేంద్రం పాదాచారుల, వాహనదారుల దాహార్తిని తీరుస్తుందని అన్నారు. గురువారం ఆర్యవైశ్య సంఘం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాలాపూర్ క్రాస్ రోడ్స్ లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తాపాన్ని అధిగమించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లుగా తెలిపారు. సేవా కార్యక్రమాల్లో మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. మీర్పేట్ ఇన్స్పెక్టర్, రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు దుద్దెళ్ల రమాదేవి, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా, వాసవీ కన్యకాపరమేశ్వరి ఛైర్మన్ తేరెట్ పల్లి శ్రీనివాస్ గుప్త, దేవస్థానం ప్రధాన కార్యదర్శి ఇరువెంటి సురేష్ గుప్త, దేవస్థానం కోశాధికారి గందె వెంకటేశ్వర్లు గుప్త,



మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు గందె వనజ, బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మాజేటి మురళీధర్ గుప్త, బాల జంగయ్య గుప్త, మీర్పేట్ ఆర్యవైశ్య సంఘం కోర్ కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రామ్ రెడ్డి పల్లిలో భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

### హాజరైన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే

**ముస్తాబాద్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** పేద,బలహీన వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఉద్దేశమని సిరిసిల్ల నియోజవర్గం ఇంచార్జ్ కె.కె.మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని మార్చడమే లక్ష్యంగా బిజెపి పార్టీ ప్రయత్నం చేస్తుందని కేకే ఫైర్ అయ్యారు. శనివారం ముస్తాబాద్ మండలం రామరెడ్డిపల్లి, కొండాపూర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షతన జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి నాయకులతో కలిసి ప్రజలకు రాజ్యాంగం హక్కులపై అవగాహన కల్పించారు. భారీగా హాజరైన గ్రామస్థులు నాయకులతో మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి యాత్రను ప్రారంభించారు.అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.మహనీయుల ఆశయాలను కాపాడడంతో పాటు



ప్రజలకు స్వేచ్ఛ ప్రసాదించి రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యమని కేకే వెల్లడించారు. తదుపరి బాల్ రెడ్డి మాట్లాడుతూ బలహీనవర్గాలు వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఎమ్మెల్యేలు ఎంపీలుగా రాజ్యాధికార దిశగా అడుగులు వేస్తున్నారు అంటే రాజ్యాంగం ఇచ్చిన హక్కులతోనేనని తెలియజేశారు.

# జాతీయ ఆరోగ్య లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి



### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్.వెంకటరమణ

**వికారాబాద్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ప్రభుత్వం నిర్దేశించిన జాతీయ ఆరోగ్య లక్ష్యాలను, ఆరోగ్య కార్యక్రమాలను సకాలంలో పూర్తిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ డాక్టర్లకు, వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పాలన అధికారి కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన జిల్లా పరిధిలోని డాక్టర్లతో, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను ఉద్దేశించి అవగాహన కల్పించారు. దీంతోపాటు ఎండాకాలం కొనసాగుతుంది. కావున ప్రజలు ఎండల బారిన పడకుండా తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని వెల్లడించారు. మాతా శిశు సంరక్షణ వైద్య సేవలు, చిన్నారులకు ఇచ్చు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, క్షయ వ్యాధి, కుష్టు వ్యాధి, అసంక్రమిత వ్యాధులు, సంక్రమిత వ్యాధులు, కీటక జనిత వ్యాధులు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను ఆన్లైన్ పద్ధతిన నమోదు చేయాలని పేర్కొన్నారు. జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రవీందర్ యాదవ్, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వై. పవిత్ర, తదితర ప్రోగ్రాం అధికారులు, జిల్లా ఆరోగ్య ఉప విస్తరణ అధికారి వి.శ్రీనివాసులు, డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ పై వరంగల్ పోలీసుల ఉక్కుపాదం

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**వరంగల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** మద్యం సేవించి వాహనం నడపడం నేరమని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. వానదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారకులు కావడంతో కొన్ని సందర్భాలలో సదరు మద్యం సేవించి వాహన దారుడు సైతం రోడ్డు ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్నారు తద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి ఇది దృష్టిలో వుంచుకోని వరంగల్ పోలీస్ కమిషనరేట్ మద్యం సేవించి వాహనదారుల వలన కలిగే రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోంది ఇందులో భాగం వరంగల్ ట్రైసిటి పరిధిలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుందని అలాగే గ్రామీణా ప్రాంతాల్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించబడుతున్నాయి ప్రధానం వరంగల్ ట్రై పరిధిలో ట్రాఫిక్ పోలీసులు చేపట్టే తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ముందుగా కమిషనరేట్ కార్యాలయములోని ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ వాహనదారుల కుటుంబ సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కోర్టులో న్యాయమూర్తి ఎదుట పర్చడం ద్వారా వాహనదారులకు కోర్టులో జైలు శిక్ష లేదా జరిమానా విధించడం జరుగుతుందని వరంగల్ పోలీస్ కమిషనరేట్లో గత నెల రోజుల్లో ముమ్మరంగా జరిపిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మొత్తం 3029 కేసులు నమోదు కాగా ఇందులో 53 మందికి వాహనదారులకు జైలు శిక్ష విధించగా మరో 15మంది వాహనదారులకు సామాజిక సేవ చేయాలంటూ కోర్టు తీర్పు నివ్వగా, 15లక్షల 72 వేల ఆరువందల రూపాయలు వాహనదారులు ఫైన్ రూపంలో కోర్టులో జరిమానాలు చెల్లించారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. మీ కుటుంబాన్ని దృష్టిలో వుంచుకోని వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని మీరు చేసే తప్పిదాలతో ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయినవారు కొందరైతే, మరి కొందరు అంగవైకల్యంతో జీవితాలను కొనసాగిస్తూన్నారని ఆవేదన వ్యక్తుపరిచారు. ఇకన్నైనా వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని వాహనదారులు గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే వరంగల్ కమిషనరేట్ పోలీసుల ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.

# నందీహిల్స్ లో ప్రారంభమైన రోడ్డు పనులు

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



**బాలాపూర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నంది హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 1,2 లలో 2023 లో 75 లక్షలతో మంజూరైన రెండు రహదారుల పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. గతంలో సబితా రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో ఆమె కృషితోనే హెచ్ఎండీఏ నిధులు మంజూరయ్యని తెలిపారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ అధికారులు డీఈ వెంకన్న, ఏ ఈ శ్రీనివాస్, వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కర్, సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ బీఆర్ఎస్ ఇంచార్జ్ రామిడి నర్సిరెడ్డి, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ హాము నాయక్ నంది హిల్స్ ఫేస్ వన్ ప్రెసిడెంట్ జిల్లా సురేందర్ రెడ్డి, ఫేస్ టు ప్రెసిడెంట్ ఆనందం ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, సురేష్ గుప్తా, రాజేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, విజయలక్ష్మి, పాండు, నాయక్, విష్ణు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ లో హనుమాన్ జయంతి ఉత్సవాలు

### సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



**తాండూరు, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతిని పురస్కరించుకుని బషీరాబాద్ మండల కేంద్రంలోని స్టేషన్ హనుమాన్ మందిరంలో సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పూజారి రాఘవేంద్ర ఆచారి ఆంజనేయ స్వామికి తెల్లారుజామున అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, ఎస్.ఐ శంకర్. హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామదూత ఆంజనేయ స్వామి దీవెనలు అందరిపై ఉండాలని ఆంజనేయ స్వామితో కోరారు. అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా వీరాంజనేయ స్వామి పూజలు



**తూప్రాన్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** తూప్రాన్ లోని పెద్దచెరువు కట్ట పైన వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, గత నలభై రోజుల నుండి స్వామి దీక్షలు వహిస్తూ భక్తిశ్రద్ధలతో వీరాంజనేయ స్వామిని కొలిచారు. హనుమాన్ జయంతి సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు బురుగుపల్లి ప్రతాపరెడ్డి వీరాంజనేయ స్వామికి పూజలు నిర్వహించారు. ఇందులో ఆత్రేయ పంతులు, ప్రభాకర్ రెడ్డి, చింతల దశరథ, బజార్ చక్రవర్తి చంద్రారెడ్డి, కమ్మరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవతలగుట్టలో ఎమ్మెల్యే పూజలు



**బాలాపూర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ బాలాపూర్ దేవతలగుట్టలో హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లుగా ఆ భగవంతుణ్ణి ప్రార్థించినట్లుగా ఆమె తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు ఆక్యుపంక్చర్ వైద్యులు గురుకుల మిత్ర సంస్మరణ సభ



**తిరుపతి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఆంధ్ర రాష్ట్రంలో ఆక్యుపంక్చర్ వైద్యానికి ఆద్యులు, ప్రత్యామ్నాయ వైద్య విధాన ప్రాధాన్యతను అభివృద్ధి పరిచిన డాక్టర్ గురుకుల మిత్ర 18వ వర్ధంతి సంస్మరణ సభ ఆదివారం యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని తిరుపతికి చెందిన ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు డాక్టర్ బాలాజీ ఓ ప్రకటనలో తెలిపారు. ఆధునిక వైద్య రంగంలో కొన్ని పెడదోరణులు వ్యక్తమవుతున్న నేపథ్యంలో డాక్టర్ గురుకుల మిత్ర లాంటి వైద్యులు ప్రజారోగ్యానికి ఇచ్చిన ప్రాధాన్యత, సామాన్యుడి పట్ల వారి నిబద్ధత గురించి నేడు ఆరోగ్యరంగ కార్యకర్తలు, సాధారణ ప్రజలు తెలుసుకోవలసిన ఆవశ్యకత ఉందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. ఆదివారం ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో తిరుపతి నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, పలువురు ప్రముఖులు ఈ సభలో సందేశాలు ఇస్తారని డాక్టర్ బాలాజీ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ ఆరూర్ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు కేంద్రంను ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు సంఘం చైర్మన్ చిట్టెడు వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.**

*-వలిగొండ, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):*



పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం హనుమాన్ టెంపుల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా విజయోత్సవ ర్యాలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.
–అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):

## శ్రీవారికి తల నీలాలు సమర్పించిన ఎమ్మెల్యే జ్యోతుల



**జగ్గంపేట తిరుమల, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** జగ్గంపేట శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆలయంలో ఆయన తలనీలాలు సమర్పించారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకుని రంగనాయక మండపంలో ఆయనకు శ్రీవారి శేష వస్త్రం కప్పి వేద పండితుల ఆశీర్వాదం అందించారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. ఆయన వెంట గండేపల్లి మండలం మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు, రాజు తనయుడు సుంకవిల్లి మణికంఠ వెంకట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దేశమంతా కుల గణన జరగాలి

### ఎవరి వాటా ఎంతో తేలాలి అంటున్న జిల్లా కాంగ్రెస్ కార్మిక విభాగం అధ్యక్షులు మధు



**సిద్దిపేట, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** భరతదేశమంతట కులగణన జరుగుతే దేశంలో బడుగు బలహీన అట్టడుగు వర్గాల ప్రజలకు, రాజ్యాధికారం వస్తుందనే దాంతో కేంద్రంలో బీసి బిల్లును ఆమోదించేందుకు ససెమీరా అంటున్న కేంద్ర ప్రభుత్వం తీరును చూస్తుంటేనే అర్థమౌతుందని, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుసంధాన మైన కార్మిక కమిటీ, జిల్లా అధ్యక్షులు మధు అన్నారు.

## పాకాలలో అంబేద్కర్ జయంతి సన్నాహక సమావేశం



**చంద్రగిరి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం ఊట్లవారిపల్లి సమీపంలో ఆనంద గిరిపై వెలసిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం వద్ద సుధాకరయ్య ఆధ్వర్యంలో,టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు అధ్యక్షతన,ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాకాల కిరణ్,మర్యాద నాయుడు,జింకలమిట్ట చంద్రశేఖర్ సమక్షంలో పార్టీ నాయకులతో సమావేశం శనివారం నిర్వహించారు.సమావేశానికి వచ్చిన నాయకులతో చర్చించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పాకాల మండలంలో ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కాలప్ప,డేవిడ్ సురేష్,స్టోర్ బాబు,హరి,రఫీ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



కాచిగూడ నెహ్రూ నగర్ లోని ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.
–అంబర్ పేట్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):



గోల్నాక, నల్లకుంట డివిజన్ల లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కార్పొరేటర్ ను శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.
–అంబర్ పేట్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):

# ఘనంగా శ్రీ చింతాలమ్మ వారి సిరిమానోత్సవం





### పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

**కోరుకొండ, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** మండలంలోని రఘుదేవపురం గ్రామ దేవత శ్రీ చింతాలమ్మ అమ్మవారి సిరిమానోత్సవంను కొలగారం గ్రామ రైతుల సహకారంతో నిర్వహించారు. శనివారం ఉదయం నుంచి శ్రీ చింతాలమ్మ అమ్మ వారిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించి, ప్రత్యేక పూజలు జరిపారు. వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శ్రీ చింతాలమ్మ అమ్మవారిని దర్శించి, ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కోరిన కోరికలు నెరవేర్చే తల్లిగా శ్రీ చింతాలమ్మ అమ్మవారు ప్రసిద్ధి చెందిందన్నారు. ప్రతి ఏడాది శ్రీచింతాలమ్మ అమ్మవారి సిరి ఉత్సవం సందర్భంగా ఆలయం ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు ఉపవాసం ఉన్న వ్యక్తి,మచ్చలేని నల్ల మేకను సిరిమానుకు కట్టి త్రిప్పడంతో భక్తులు పుష్పాలు,పండ్లును వాటి పైకి విసిరి తమ భక్తిని చాటుకుని అనంతరం చింతాలమ్మ అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరి మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.గ్రామంలో పాడి, పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమలో పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్,పార్టీ నాయకులు పిండి రాధాకృష్ణ పైడి రాజు, పట్టపగలు విష్ణు ప్రసాద్,యలమాటి కాశీ, ఏపుగంటి సత్తిబాబు, సురేష్,పంతుల శ్రీను, పంతుల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో విజ్ఞాన్ విజయభేరి



### రాష్ట్రస్థాయి ర్యాంకుల పంట

**రాయవరం, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట నియోజకవర్గం రాయవరం మండలం ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఫలితాలలో రాయవరం విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి, మరోసారి విజ్ఞాన్ కి సాటి లేదు అని నిరూపించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎం.పి.సి విభాగంలో కొవ్వూరి సాగర్ రెడ్డి 988 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానం, నల్లమిల్లి మాధవి దేవి 982 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో కడియాల ధనలక్ష్మి 966, సత్యాల మ్యాగీ 966, దేవిశెట్టి హేమ వర్షిని 960 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం సీఈసీ విభాగంలో కర్రి త్రివేణి 947, ద్వారంపూడి శశి చందన 905 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాలలోఎం.పి.సి విభాగంలో మేడపాటి లక్ష్మి గణ పూజిత 463 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఐదవ స్థానం, ఇప్పిలి వెంకటేష్ 462, కడకుదురు నాగ శరణ్య 462, సముద్రపు వీరలక్ష్మి 461 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో జోష్ణ సూర్య దేవి 424, కడియాల దివ్యశ్రీ 416, బత్తిన పరిమళ 401 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో కోనాల లక్ష్మీ సంజన 462, పంపన జ్ఞానశ్రీ 462, కొవ్వూరి వైష్ణవి 452 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 31 మంది విద్యార్థులు 900 మార్కులు పైబడి సాధించారు. మొదటి సంవత్సరం విభాగంలో 52మంది విద్యార్థులు 400 మార్కులు పైబడి సాధించారు. కళాశాల విద్యార్థుల్లో సుమారు 90 శాతం మంది విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించారు. ఇటువంటి అద్భుత విజయాలు సాధించినటువంటి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక బృందాన్ని కళాశాల చైర్మన్ డాక్టర్ మల్లిడి అమ్మి రెడ్డి అభినందించారు. ఈ విజయాలు సాధించిన విద్యార్థులను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వర రావు అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో ఇటువంటి అద్భుతమైన విజయాలు సాధించినటువంటి విజ్ఞాన్ కళాశాల యాజమాన్యాన్ని శాసనసభ్యులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మల్లిడి శేషవేణి, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సబ్బెళ్ల అచ్చిరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లిడి సతీష్ రెడ్డి, టిఎస్సార్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ అధినేత తేతల సుబ్బి రెడ్డి, రాయవరం తెలుగుదేశం నాయకులు ఉండవల్లి రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# వేములకొండ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ



**వలిగొండ, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో గర్భిణులకు మొదటి వెయ్యి రోజులు ఎంతో ముఖ్యమని అంగన్వాడీ కేంద్రం లో అంగన్వాడీ టీచర్ పి సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎంపిహెచ్ఎ జె వినోద మాట్లాడుతూ స్త్రీ తను గర్భిణీ అని తెలిసినప్పటి నుంచి పుట్టిన బిడ్డ రెండేళ్ల వయసు వచ్చే సమయాన్ని మొదటి 1000 రోజులు (గోల్డెన్ డేస్) అని అంటారన్నారు. ఈ సమయంలో గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం వ్యక్తిగత పరిశు భ్రత పై వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంట లోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. పోషణ పంచ సూత్రాలు హ్యాండ్వాష్ శానిటేషన్ డయేరియా రక్తహీనత వెయ్యి రోజులు యోగ, ప్రాముఖ్యత కౌమారదశ ఆయుష్ పద్ధతుల ద్వారా ఆరోగ్యకరమైన జీవితం రక్తహీనత పెరుగుదలకు పర్యవేక్షణ పరిసరాల పరిశుభ్రత తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే రాగులు సజ్జలు జొన్నలు కొర్రలు కరివేపాకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ సుస్మత ఆశాలు ఎం కృష్ణవేణి సూర్యకళ అంగన్వాడీ ఆయా వి వరమ్మ తల్లులు తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ జయంతి సందర్భంగా అంబర్ పేట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తాలోని హనుమాన్ దేవాలయంలో డివిజన్ కార్పొరేటర్ ప్రత్యేక పూజలు విజయ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సోదరుడు రజనీకాంత్ గౌడ్, కుటుంబ సభ్యులు, దేవస్థాన కమిటీ సభ్యులతో కలిసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా కార్పొరేటర్ దుర్గ నగర్,ప్రేమ్ నగర్ లో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.
–అంబర్ పేట్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** హనుమాన్ జయంతి పూరష్కరించుకుని శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని బాగ్ అమీర్ లో గల శ్రీ బాలాంజనేయ స్వామి ,శ్రీ సాయి బాబా దేవాలయం, హఫీజ్పేట సాయినగర్ దేవాలయం లో జరిగిన వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పీయేసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, ఏకాంత్ గౌడ్, విధ్యకల్పన గౌడ్, అల్లం మహేష్, పరమేష్ ,నరేష్ మరియు భక్తులు పాల్గొన్నారు.హనుమాన్ జయంతి పర్వదినంను పురస్కరించుకుని హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్తర్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బోయిన మహేష్ యాదవ్, రఘునాథ్, లక్ష్మణ్ గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



అబ్దుల్లా పూర్ మెట్ మండల పరిధి బాటసింగారం గ్రమామలోని ఓల్డ్ హనుమాన్ టెంపుల్ శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవీన్, గోపి, శ్రీకాంత్, ప్రశాంత్, సిద్దు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.
–అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):

## వక్ఫ్ బిల్లుతో రాజ్యాంగంపై బిజెపి దాడి: సిపిఐ



**బోనకల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** రాజ్యాంగంపై వక్స్ బిల్లుతో బిజెపి దాడి చేసిందని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు.సిపిఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా వైరా–మధిర ప్రధాన రహదారి కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ,వక్స్ సవరణ బిల్లుకు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం ద్వారా బిజెపి తన మతోన్మాద మత పరమైన విభజన ఎజెండాను తీసుకువచ్చిందని అన్నారు.ఈ సమస్య కేవలం వక్స్ బోర్డు పనితీరు గురించే అయితే, ముస్లిం సమాజంలో సంప్రదించి సంస్కరణ ప్రవేశపెట్టవచ్చని అన్నారు. ఇది కేవలం ముస్లిం సమాజంపై జరుగుతున్న దాడి మాత్రమే కాదని, రానున్న రోజుల్లో యావత్తూ హిందూయేతర మతాలపై జరుగుతున్న దాడిగా భావించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు మాతంగి శ్రీనివాసరావు, చావా రామకృష్ణ,యంగల పెద్ద రమేష్, మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ నిజాం, మతపెద్దలు షేక్ అబ్బాస్మియా, షేక్ గౌడంజాను, సుభాని, పెంటుసాహెబ్,తోటపల్లి సాల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీ కొని వ్యక్తి మృతి



**తూప్రాన్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని కిష్టాపూర్ నుండి నర్సంపల్లికి వెళ్తున్న ట్రక్కు లారీ చెట్ల తిమ్మాయపల్లి గ్రామ నివాసి లూన వాహనం పై పని నిమిత్తము నరసంపల్లికి వెళ్ళినాడు పని ముగించుకొని నరసంపల్లి తండాకు తిరిగి ప్రయాణమై వస్తుండగా ట్రక్కు లారీ వాహనదారుని ఢీ కొట్టడంతో కాట్రోత్ సక్కు (50) అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. తన కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తూప్రాన్ ఎస్ఐ శివానందం ఘటనాస్థలికి చేరుకొని పూర్తి వివరాలను సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు బద్దూరి వెంకటకృష్ణారెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న హుస్సేన్ కు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, అదేవిధంగా హుస్సేన్ కు నెలసరి పింఛన్ అందే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.
–బెల్లంకొండ, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):

## నాగిరెడ్డి పాలెంలో కాలువల పూడికతీత



**బెల్లంకొండ, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** గ్రామాల్లోని అభివృద్ధి పారిశుద్ధ్య, రైతుల సమస్యలు, సత్వరమే పరిష్కార మార్గం చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మండల కోర్ కమిటీ సభ్యులు వెన్న సీతారామిరెడ్డి అన్నారు. పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో శనివారం పారిశుద్ధ్య కార్మికులతో మురికి కాలువలు పూడికతీత, కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో అన్ని వీధుల్లో మురికి కాలువ పూడిక తొలగించి, బ్లీచింగ్ చల్లటం, పలు రకాలైన సస్య రక్షణలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బద్దూరి వీరారెడ్డి, బద్దూరి వెంకటకృష్ణారెడ్డి చావలి రామకృష్ణ, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణం



**బెల్లంకొండ, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో కొలవై ఉన్న శ్రీ సత్యనారాయణ స్వామి 4వ కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించారు. శ్రీ సత్యనారాయణ స్వామి కళ్యాణం మహోత్సవం కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆదేశానుసారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల బీసీ సెల్ అధ్యక్షులు గుంజ గంగారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు మహా అన్నదాన కార్యక్రమానికి సాయం చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ముళ్ళ బిక్షం తమ్మిశెట్టి వెంకటగిరి జనసేన వైస్ ప్రెసిడెంట్ ఏసు పాదం, మణికంత నరసింహారావు గ్రామపార్టీ అధ్యక్షుడు ఓర్చు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ పోటీలకు ఆదర్శ విద్యార్థి ఎంపిక



**ధర్మపురి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండల ఆదర్శ పాఠశాల విద్యార్థి జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న బైకని శరణ్య జాతీయస్థాయి ఫుట్ బాల్ అండర్ 19 పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. నవంబర్ నెలలో 25 నుండి 27 వరకు మహబూబ్ నగర్ జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈనెల 15 నుండి 21 వరకు మణిపూర్ రాష్ట్రంలో ఇంపాల్లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున పాల్గొంటుంది. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో మంచి ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి పథకం తీసుకు రావాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్ కుమార్ ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు బైకని కొమురయ్య మేకల సంజీవరావు విద్యార్థి తల్లిదండ్రులు అభినందిచారు.

## పాఠశాలల రద్దుకు వ్యతిరేకంగా 14 న నిరసన




**తిరుపతి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో విద్యారంగంపై ప్రభుత్వం సాగిస్తున్న దాడి, పాఠశాలల రద్దును వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వ తేదీ సోమవారం భారీ నిరసనను చేపట్టనున్నామని ప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు కందారపు మురళి,వి. నాగరాజు,పి సాయి లక్ష్మి రవి జయచంద్ర, యుగంధర్ తదితరులు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14వ తేదీ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సాయంత్రం నాలుగు గంటలకు తిరుపతి ఇందిరా మైదానం నుంచి నాలుగు కాళ్ల మంటపం, రైల్వే స్టేషన్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ప్రజాప్రదర్శనను నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117, 128 జీఓలను రద్దు చేస్తామని చెప్పిన టిడిపి ఆ జీఓలను రద్దు చేసింది. జీఓల స్థానంలో మెమో ను తీసుకువచ్చారని ఆరోపించారు. ఈ మెమోలోని అంశాలు గత జీఓల కంటే మరింత దారుణంగా ఉన్నాయని విమర్శించారు. గ్రామ పంచాయతీలలో 60 మంది విద్యార్థుల కంటే తక్కువ మంది ఉన్న స్కూళ్లలో విద్యార్థుల, తల్లిదండ్రుల అభిప్రాయం మేరకు స్కూలు కొనసాగింపు గురించి ప్రకటిస్తామని,45 మంది విద్యార్థులు ఉన్నా పరిగణలోకి తీసుకుంటామని చెప్పి ఆచరణలో 60 మంది కంటే ఎక్కువ మంది ఉన్న స్కూళ్లను రద్దు చేయడం దారుణమని అన్నారు.

# కల్తీలను అరికట్టడమే కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ లక్ష్యం

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి

**హైదరాబాద్, మే 12 (నిఘా న్యూస్):** వినియోగదారుడు సమాజంలో వినిమయం చేయబడే వస్తువుల లేదా సేవలను పొందే వ్యక్తి లేదా వ్యక్తుల హక్కులను పరిరక్షించడమే కన్స్యూమర్ లక్షమని కన్స్యూమర్ కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు మామిడి భీమ్ రెడ్డి అన్నారు. శనివారం మాసబ్ ట్యాంక్ లో కన్స్యూమర్ కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర సిసిఐ జనరల్ సెక్రటరీ సుప్రభ హత్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో వారు మాట్లాడుతూ... వ్యక్తుల హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారుల రక్షణ చట్టం చేయబడిందన్ని అన్నారు. దీని ప్రకారం ఒక వినియోగదారుడు కొన్న వస్తువు నాణ్యత నిర్దేశించబడిన శ్రేణి కంటే తక్కువగా ఉంటే, దానివలన కలిగే ఆర్థిక, ఇతర నష్టాలను ఆ వస్తువును తయారుచేసిన సంస్థ భరించాల్సి వుంటుందన్ని వెల్లడించారు. వినియోగదారుడు అనగా వారి స్వంత ఉపయోగం కోసం వస్తువులు లేదా సేవలను కొనుగోలు చేసే వ్యక్తి ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులు కీలక పాత్ర వహిస్తారు. ఎందుకంటే తయారు అయ్యే వస్తువులు కానీ, సేవలను వినియోగదారులు వాడకుంటే, ఉత్పత్తిదారులకు ఉత్పత్తి చేయడానికి ప్రేరణనే ఉండదు. ఆర్థిక రంగం, వ్యాపార రంగం, ప్రచార రంగాలలో, వినియోగదారుడు కంపెనీ, సంస్థలు ఉత్పత్తి చేసే వస్తువులు, వారి సేవలను వినియోగించుకునే వ్యక్తిగా నిర్వచించబడతాడు. వినియోగదారుడు ఒక వ్యక్తి వ్యక్తుల సమూహం, సంస్థలు కావచ్చు.




సాధారణంగా తుది వినియోగదారునిగా వర్గీకరించబడుతారు. వారి వస్తువుల లేదా ఉత్పత్తి, సేవల కోసం సమర్థవంతంగా పంపిణీ చేయుటకు వ్యాపార నైపుణ్యత (మార్కెటింగ్), విక్రయించడానికి ఒక లక్ష్యం ను కలిగి ఉండాలి. వ్యాపారాన్ని ఆరు రకాలుగా పేర్కొనవచ్చును .వినియోగదారుల మార్కెట్లు, పారిశ్రామిక మార్కెట్లు పారిశ్రామిక సంస్థలతో రూపొందించబడ్డాయి. వాణిజ్య మార్కెట్లు సేవా సంస్థలు, నాన్-మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు, లాభాపేక్షలేని సంస్థలు, ప్రభుత్వ మార్కెట్లు ప్రభుత్వ సంస్థలతో రూపొందించబడ్డాయి. ఇవియే గాక అంతర్జాతీయ (గ్లోబల్) మార్కెట్లు గా చెప్పవచ్చును. భారతదేశంలో వినియోగదారుని ప్రయోజనాల వినియోగ దారుల రక్షణ చట్టం (కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్), 1986,1987 ను అమలు చేయడానికి రాష్ట్ర స్థాయిలో వినియోగదారుల వివాదాల పరిష్కార సంస్థ (కమిషన్) జిల్లా స్థాయిలో వినియోగ దారుల ఫోరమ్ గా ఉండే స్థాయిలో చట్టాలు, ముఖ్యంగా వస్తువులు, సేవల విషయములో తలెత్తే ఫిర్యాదులను అప్పగించడం వీటికి అప్పగించబడింది. జూలై 20, 2020 న, కొత్త వినియోగదారుల రక్షణ చట్టం, 2019 భారతదేశంలో అమల్లోకి వచ్చింది. 1986 నాటి చట్టాన్ని మార్పు చేస్తూ ఇవ్వబడినది. కొత్త చట్టం ప్రకారం భారతదేశంలో వినియోగదారుల వివాదాల పరిపాలన, పరిష్కారాన్ని సరిచేస్తుంది. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2019 లో ఏడు ముఖ్య రక్షణలను కలిపించారన్ని అన్నారు.అవి కల్తీకి, ఇతర తప్పుదోవ పట్టించే ప్రకటనలకు జైలు శిక్షతో సహా కఠినమైన జరిమానాలతో ముఖ్యంగా, అంతర్జాలం ద్వారా ఆన్ లైన్, ఇ-కామర్స్, టెలిషాపింగ్, మల్టి మార్కెట్ వంటివి, ఇళ్ళ నిర్మాణాలు, ప్లాట్స్ అమ్మకాల వంటివి, ద్వారా వస్తువుల సేవలు, అమ్మకం కోసం నియమాలను పొందుపరచడంతో పాటు, ఈ వివాదల పరిష్కారం కోసం ప్రత్యేక యంత్రాగం కూడా 2019 వినియోగ దారుల రక్షణ చట్టంలో పొందుపరచారని అన్నారు. అదేవిధంగా వినియోగదారుల ఉద్యమం వినియోగదారుల హక్కులు, అవసరాల గురించి ప్రపంచ అవగాహన పెంచే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎవి రావు, నేషనల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ హరిప్రియ, నేషనల్ సెక్రటరి సతీష్, సిసిఐ స్టేట్ సెక్రటరీ సువర్ణ, సిసిఐ స్టేట్ కన్వీనర్ భాగ్యలక్ష్మి, స్టేట్ సెక్రటరీ సత్యనారాయణ రెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నర్సింహ రెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ అయూబ్ ఖాన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఎసిఎస్ చైర్మన్



**ఆలేరు, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఆలేరు మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలోని ఐకెపి సెంటర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మల్లేశం గౌడ్. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనిదలర్లను మోసపోవద్దని బ్రతికింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం రాయితీ రూపకంగా కల్పిస్తుందని అన్నారు. చెత్తా తాలు పొల్లు లేకుండా రైతులు ఐకెపి సెంటర్కు వడ్లను తీసుకురావాలని అన్నారు రైతులకు సహకార సంఘం రైతు లకు రైతు రూపకంగా కల్పిస్తుందని సకాలంలో డైరీ ఫార్మ్ పౌల్ట్రీ రుణ సౌకర్యాలు కల్పిస్తుందని సహకార సంఘం చైర్మన్ మల్లేశం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతకిందిచంద్రకళ. కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్యఉత్తమ రైతు, దారా జోగయ్య పాల సంఘం విజయ డైరీ చైర్మన్ దారెడ్డి డీలర్ దారా బాలస్వామిశేఖర్ రెడ్డి, కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గాజుల దశరథ గ్యాద పాక కిష్టయ్యయాదవ్, మాజీ చైర్మన్ దారా సురేష్, గాజుల కర్ణాకర్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు గాజుల వెంకటేష్ డైరెక్టర్లు మల్లేశం బీజను జాంగిర్. అగ్రికల్చర్ ఏఈ, శాలిని బేగం, సహకార సంఘం స్టాఫ్ శ్రీనివాస్ రెడ్డి వెంకట్ రెడ్డి గుండ్లపల్లి సంజయ్. క్లర్కు చింతకింది ప్రభాకర్ హమాలి సంఘం కార్మికులు రైతులు, కొంత మురళి,గాజుల సత్తయ్య ఆల సత్తయ్య గాజుల వెంకటేష్,గాజుల శివ కోట కాన్రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా పీర్జాదిగూడ- పర్వతాపూర్ రోడ్డు విస్తరణ పనులు



**మేడిపల్లి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ- పర్వతాపూర్ ప్రధాన రహదారి విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. విస్తరణలో భాగంగా పలు విద్యుత్ స్తంభాలను తొలగించడం, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ల రీప్లేస్మెంట్ పనులను సంబంధిత అధికారుల సమక్షంలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నత్తనడక నడిచిన రోడ్డు విస్తరణ పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో శరవేగంగా చురుకుగా సాగుతున్నాయన్నారు. పీర్జాదిగూడ పర్వతాపూర్ ప్రజల సౌకర్యార్థం వర్షాకాలం రాకముందే పనులు పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ నాణ్యతలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు పూర్తిచేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు. అలాగే తాటి చెట్ల తొలిగింపునకు సహకరించిన గౌడ సంఘం నాయకులకు, మున్సిపల్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిఈ లింగయ్య, ఏఈ సత్యనారాయణ రెడ్డి, లైన్మెన్ భాస్కర్, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట కళాకారుల సంఘం అధ్యక్షులుగా మల్లేశ్వరరావు



**దమ్మపేట, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట గిరిజన భవన్ నందు శనివారం జరిగిన రాష్ట్ర కళాకారుల ప్రధాన కార్యదర్శి ఎస్ లింగన్న ఆధ్వర్యంలో దమ్మపేట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దమ్మపేట కి చెందిన తోట మల్లేశ్వరరావు దమ్మపేట మండల జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు గా నియామక పత్రాన్ని అందుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా మురహరి నాగరాజు, సెక్రెటరీగా మోదంపరపు వెంకటేశ్వరరావు, గౌరవ సలహాదారులుగా ఏపూరి పేరయ్య, తదితర కమిటీ సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన తోట మల్లేశ్వరరావు మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళలకు పూర్వ వైభవం తీసుకవచ్చి కళారూపాలన్నింటిని ఒకే వేదికపైకి తీసుకురావలన్న లక్ష్యంతో ఈ సంఘాన్ని ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయము అని, రాష్ట్ర కార్యవర్గం నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడతాను అని, ముఖ్యంగా కళాకారుల సమస్యలపై పోరాడుతాను అని, ప్రతి ఒక్క పేద కళాకారులకు అండగా ఉంటానని, అదేవిధంగా రాబోయే రోజుల్లో మండలంలోని అన్ని గ్రామాల నుండి కళాకారులను ఎన్నుకొని టీంగా తయారు చేయడం జరుగుతుందని, ఎవరికైనా ఆసక్తి గలవారు ఉంటే సంప్రదించగలరు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పమ్మి రవి, గద్దర్ భాష, డబ్బు జానకిరామ్, కాటూరి రాము, తోకల రవిప్రసాద్, వంగపందు పుల్లారావు, ఎస్కే కాసిం, కే.స్వరూప, డి.లక్ష్మి, బందుల శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## హొటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల



**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో మధురం రెస్టారెంట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను హొటల్ యజమానులు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా హొటల్ యజమానులు ఆరని రమేష్ కు శుభాకాంక్షలు తెలిపి యాదగిరిగుట్ట ఆలయానికి వచ్చే భక్తులకు నాణ్యమైన టిఫిన్స్ భోజనాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బందారపు బిక్షపతి గౌడ్ యాదగిరిగుట్ట పట్టణ కౌన్సిలర్ గుండ్లపల్లి భరత్ గౌడ్ మధురం రెస్టారెంట్ హొటల్ బంధుమిత్రులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓబుళరెడ్డి



**రామచంద్రపురం, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలం రామాపురంకు చెందిన ఓబుళరెడ్డి నియమితు లయ్యారు.వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియామక ఉత్తర్వులను జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఎస్వీ యూనివర్సిటీలో, పీహెచ్.డీ పూర్తి చేసిన ఓబులరెడ్డి, సుదీర్ఘకాలం విద్యార్థి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. గతంలో ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శిగా వ్యవహరించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ ను వీడిన తర్వాత, వైయస్సార్ విద్యార్థి సంఘం లో ఓబుళ రెడ్డి చురుకుగా వ్యవహరించారు. సమైక్యాంధ్ర ఉద్యమం, ప్రత్యేక హోదాపై ఉద్యమం వంటి పలు ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు. ఈ నేపథ్యంలో వైయస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఓబుళ రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఓబుళ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు, విద్యార్థులకు, యువతకు, మహిళలకు,ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు అందజేశారని కొనియాడారు. రాబోయే రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మళ్ళీ సీఎం గా గెలిపించేందుకు విద్యార్థులు, యువతను ఏకతాటిపైకి తీసుకొచ్చి కృషి చేస్తామని తెలిపారు. తన నియామకానికి తోడ్పడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల సమన్వయకర్త, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీతారాములకు ఘనంగా వసంతోత్సవం పవళింపు సేవలో

### పాల్గొన్న మల్కాజ్గిరి డిసిపి పద్మజా రెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని శ్రీ రామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీ సీతారామ కళ్యాణ వార్షిక రథోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా సీతారామచంద్ర స్వామి వారి చక్రతీర్థం, వసంతోత్సవం, పవళింపు సేవ(ఊంజల్ సేవ) కార్యక్రమాలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డీసీపీ పద్మజ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ వ్యవస్థాపక అనువంశిక ధర్మకర్తలు మోత్కూరి రాఘవదాసు, మోత్కూరి కృష్ణ శర్మ (దేవి ప్రసన్న శర్మ), ఎం.వి.శర్మ, అక్షయ్ శర్మ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




గవర్నర్ బండారు దత్తాత్రేయను శనివారం న్యూఢిల్లీలో కలిసిన ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏవి సుబ్బయ్య. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు సమస్యలపై వారు చర్చించారు. *-న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):*

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



**ఉప్పల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సంకృతిక కార్యక్రమాలలో భాగంగా సాయంత్రం శ్రీ గురు నృత్యాలయం నాట్య గురువులు నల్లమోలు శ్రీలక్ష్మి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. వినాయక కౌతం, పుష్పాంజలి, నటేశకౌతం, తరంగం, అన్నమాచార్య కీర్తనలు, కాలభైరవాష్టకం, తిల్లాన అంశాలను పుష్ప, ఆరోహి, అద్విక, హరిణి, హవ్య, జోషిత, కాశ్వీ, కుందన, మధులిక, రియా, సంహిత, సంవిక,శ్రేయ, తన్మయి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. కళారత్న నాట్యగురువులు డాక్టర్ ఎస్.పి.భారతి, టీవీ ఆక్టర్ రాగిణి, వీరభద్ర రావు లు ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులూ అభినందించారు.

## వెలుగు గుట్టలో హనుమత్ విజయోత్సవం



**హైదరాబాద్, ఏప్రిల్ 12 నిఘా (నిఘా న్యూస్):** ఉప్పల్ వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయంలో కొలువైయున్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి వారికి హనుమద్ విజయోత్సవం సందర్భంగా శనివారం స్వామివారికి విశేషముగా పంచామృత అభిషేకము, షోడస ద్రవ్యములతో అభిషేకము, సింధూరాభిషేకము, తమలపాకులతో అర్చన మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ అత్యంత వైభవంగా జరిగినది. తదనంతరం స్వామివారి ప్రీతి కోసం మన్యు సూక్త హెూమము విశేషమైన భక్తుల భక్తిశ్రద్ధలతో దేవాలయం నందు అర్చక సిబ్బందితో నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు పాల్గొన్న ప్రతి భక్తులు స్వామివారి అనుగ్రహానికి పాత్రులైనారు. ఈ విశేషమైన కార్యక్రమాలకు దేవాలయ అర్చక సిబ్బందితోపాటుగా గొరిగే మల్లేష్ కురుమ, దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు జన్ని రఘు చైర్మన్ కమిటీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, విజయకుమార్, రమేష్ రెడ్డి, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజాదర్బార్




**తిరుపతి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** తిరుపతిలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుంది. స్థానిక సమస్యలపై ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యేకు, పజలు వినతులు అందించగా ఆ సమస్యల పరిష్కారం కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని తన నివాసం వద్ద నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ లో స్థానిక ప్రజల నుంచి మొత్తం 49 వినతులు రాగా ఆ వినతుల్లో మున్సిపల్ కార్పోరేషన్ కు సంబంధించి 15 వినతులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ఒక వినతి, టిటిడికి సంబంధించి తొమ్మిది, పోలీసు శాఖకు సంబంధించి రెండు, విద్యుత్ శాఖకు సంబంధించి నాలుగు, సిఎంఆర్ ఎఫ్ కు సంబంధించి ముగ్గురు ఎమ్మెల్యేకి వినతి పత్రాలు అందించారు. మిగిలిన వాటిలో అవుట్ సోర్సింగ్ లో జాబ్ లు, కళాశాలల ఫీజు తగ్గింపులకు సంబంధించినవి ఉన్నాయి. వచ్చిన వినతులను వేరుపరిచి, ఆయా శాఖలకు ప్రజల నుంచి వచ్చిన వినతులను మొదటి ప్రాధాన్యత కింద పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, విద్యుత్ శాఖ ఏఈ రజనీ, సచివాలయం ఉద్యోగులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీర్ల

**రాజపేట, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** రాజపేట మండలం మండల కేంద్రంలోని బొందుగుల గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు ఆవిష్కరించారు. సందర్భంగా అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలని ఆవిష్కరించి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగం రాసిన అధినేత స్వాతంత్ర సమరయోధుడు, ఉప ప్రధాని కేంద్రమంత్రి పదవులలో విశిష్ట సేవలు అందించిన దేశానికి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను బొందుగుల గ్రామంలో ఇంత ఘనంగా ఆవిష్కరించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా రాజ్యాంగ పలాలు అందరికీ అందాలన్నా మహనీయులు ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు అట్టడుగు వర్గాల బలహీన వర్గాల సమాన హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై భీమ్ జై బాబు జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. అదేవిధంగా ఓ బిడ్డగా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించిన బొందుగుల గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. తపాస్ పల్లి రిజర్వాయర్ నుండి బొందుగుల గ్రామానికి నీళ్లు తీసుకొని వచ్చారని రాబోయే రోజుల్లో కూడా రాజపేట మండలంలోని మల్ల గూడెం చెరువు నుండి రాజాపేట మండలంలోని అన్ని చెరువులకు నీరు అందించే రాజపేట మండలాన్ని సస్యశ్యామలంగా



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత విశిష్ట అతిథులు,సూర్యపేట డిఎస్పి గోలూరు రవి గోలూరు అంజయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్,బొందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్య శ్రీకాంత్, జిహెచ్ఎంసి కౌన్సిలర్ నెంబర్ ఎక్స్ కార్పొరేటర్. మేడి రమేష్ ప్రధాన వక్తులు సురపంగ శివలింగం, కొమ్ము పాండు మాజీ ఎంపీటీసీ బొందుగుల దాతలు, కొమ్ము ఉపేందర్ గోలూరు అంజయ్య కొమ్ము చంద్రయ్య, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ ఐ.అనిత ఎమ్మార్వో రాజపేట కత్తుల నాగమణి ఎంపీడీవో అనిల్ ఎస్సై రాజపేట, రిటైర్డ్ టీచర్ ఇప్ప



వెంకటయ్య చామకూరు గోపాల్ ఎక్స్ జెడ్పిటిసి బాసాని మహేందర్ ఇంజ మహేష్ ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి అసురుద్దీన్ మాజీ ఎంపీటీసీ మరల సిద్దయ్య మాజీ సర్పంచ్ గోలూరు పోచయ్య ఆర్టీసీ రిటైర్డ్ కంట్రోలర్ మొక్క నర్సింలు ఆర్టీసీ రిటైట్ కంట్రోలర్ గోలూరు రాజయ్య డిడిహెచ్ ముక్కా మల్లేష్ రిటైర్డ్ ఆర్టిసి గోలూరు అశోక్ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము ప్రకాష్ యూత్ ప్రెసిడెంట్ గోళూరి ప్రభాకర్ సోషల్ వర్కర్. రిలీజ్ యూత్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ ఉత్సవంలో బంధువుల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి వైపు ప్రజల చూపు రాష్ట్ర అధికార ప్రతినిధి విఠల్



సంగారెడ్డి ఏప్రిల్ 12 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూసి ప్రజలు విస్మయం చేందు తున్నారని బిజెపి స్పోక్ పర్సన్ విఠల్ పేర్కొన్నారు. శనివారం సదాశివపేట పట్టణంలోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహించిన గావ్ చాలో బస్తీ చాలో కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఓట్లు వేసి నష్ట పోతున్నామని భావనను వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దించటం ఖాయమని తెలిపారు. మార్పు కోసం ప్రజలు భాజపాప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారన్నారు. తెలంగాలో తదుపరి ప్రభుత్వం బీజేపీదే నన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నో విజన్ నో మిషన్ పాలనతో రాష్ట్రాన్ని ముందుకు నడిపించలేకపోతోందన్నారు. రాష్టంలో ఏ ఎన్నిక వచ్చిన బిజెపి గెలుపు ఖాయమని పేర్కొన్నారు. సదాశివపేట మున్సిపాలిటీలో గత పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి అధికంగా ఓట్లు వేసి ఓటర్లు మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ బిజెపి పార్టీ విజయం సొంతం చేసుకొనున్నదని తెలిపారు. దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. భారతదేశాన్ని విశ్వగురు చేయాలన్న మోదీ లక్ష్యామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినహామీలు నెరవేర్చడం లో పూర్తిగా విఫలం చెందిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు గ్రామాల్లో అభివృద్ధికి ఒక్క పైసా కేటాయించలేదని మండిపడ్డారు. "ఇప్పటి గ్రామీణ అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే సాధ్యమైందన్నారు. తెలంగాణలో సమగ్ర అభివృద్ధికి బిజెపి యే ఏకైక ప్రత్యామ్నాయమని స్పష్టంచేశారు. ప్రతి గ్రామంలో దాదాపు 100 మంది యువత బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారు. విదేశాలలో ఉన్న భారత ఖైదీలను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం చెర్యలు అభినందనియామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మానిక్ రావు, చిన్నా పటేల్, నేతలు శ్రీనివాస్, శ్రీశైలం, నరసింహగౌడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సూాయితప్పి మాట్లాడుతున్న కడియం శ్రీహరి

### బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** హనుమకొండ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ కార్యక్రమానికి హాజరైన వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ అనంతరం మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ 15 రోజుల నుండి కడియం శ్రీహరి సోయి తప్పి మాట్లాడుతున్నాడు దేవునూర్ భూములను కబ్జా చేస్తున్నాడు ఆ భూములపై స్థానిక జిల్లా మంత్రి అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఏమీ మాట్లాడడం లేదు హెచ్‌సీయూ భూములపై కూడా ఏమీ మాట్లాడడం లేదు ప్రజలను పట్టించుకోవడం లేదు. రాజేందర్ రెడ్డి ఈ రోజు ప్రెస్ మీట్ లో కేటీఆర్‌పై మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో కేటీఆర్ పెద్ద అబద్ధాలు అడుతున్నాడు అని అన్నాడు. నువ్వు చిన్నగా ఉండి కేటీఆర్‌పై మాట్లాడుతున్నావ్ ఇదే రకంగా రాజేందర్ రెడ్డి మాట్లాడితే అతని మీద మా కార్యాచరణ ప్రకటిస్తాము, బుద్ధి చెబుతామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్ఘనపూర్ మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో.. ఉన్నత చదువులు చదవాలి

### మండల విద్యాధికారి రాములు




**తాండూరు, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** విద్యార్థులు ప్రాథమిక చదువు పూర్తిచేసుకుని ఉత్తీర్ణతులై ఉన్నత చదువులు చదువుకోడానికి వెళుతున్నారు కావున. అక్కడ క్రమశిక్షణతో చదువుకుని, తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని మండల విద్యాధికారి రాములు వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాజిదా బేగం ఆధ్వర్యంలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఘనంగా వీడుకోలు నిర్వహించారు. వీడ్కోలు సమావేశానికి మండల విద్యాధికారి రాములు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎండి షరీఫ్, ఉర్దూ మాధ్యమం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి ముఖ్య అతిథులుగా హాజరైనారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఎం.డి షరీఫ్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులకు వెళుతున్న తరుణంలో పలువురి విజయ గాధలను తెలుసుకుని వారి ఆశయాలకు అనుగుణంగా చదువు కొనసాగించాలని సూచించారు. దృఢసంకల్పంతో ప్రణాళిక ప్రకారం చదువుకుంటే అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించవచ్చునని విద్యార్థులకు చదువులపై ఆసక్తి పెంచే అంశాలను వినిపించారు. ఉన్నత భవిష్యత్తుకు ఉన్నత చదువులు చదివి విద్యార్థులందరూ ఉన్నత పదవులలో ఉంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు సలీమున్నీసా, ఉపాధ్యాయులు శేషగిరి, సాదియా నౌషిన్, మధు బాబు, ఆయేషా సమీరా, ఆఫ్రిన్, ఎండి మోహిద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## త్వరలో మధిరలో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం



**మధిర టౌన్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** మధిర పట్టణ ప్రజలు వన్ టౌన్ నుండి టూ టౌన్ వరకు రాకపోకలు సాగించుటకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండటానికి రైల్వే గేట్ సమీపంలో త్వరలోనే రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని, దీనికి సంబంధించిన డిపిఆర్ త్వరలోనే పూర్తవుతుందని బిజెపి మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆర్ యు బి నిర్మాణానికి ఉన్న టెక్నికల్ సమస్యలు తొలగిపోగానే రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని,ఆర్ యు బి నిర్మాణానికి మధిర బిజెపి పార్టీ చేస్తున్న కృషికి త్వరలోనే ఫలితం రాబోతుందన్నారు.

## భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



**తిరుపతి, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి పరమ భక్తుడైన శ్రీ భక్త కనకదాస విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గడిచిన కొన్ని సంవత్సరాలుగా ప్రజా ప్రతినిధులకు సంఘం నాయకులు వినతులు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తిరుపతి శాసన సభ్యునిగా ఎన్నికైన ఆరణి శ్రీనివాసులు కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు కురుబ సంఘం నాయకులు వినతులు ఇచ్చారు. ఈ క్రమంలో తిరుపతి నగర పరిధిలోని బస్టాండ్ కూడలి(పూర్ణకుంభం సర్కిల్) వద్ద శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేతుల మీదుగా విగ్రహ స్థాపన కోసం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రంలో శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటు కు పూజ చేయడం చాలా సంతోషదాయకమన్నారు. భక్త కనకదాస భక్తి భావాలను, అనేక రచనలను, గేయాలను రచించిన మహెూన్నత వ్యక్తి అని అన్నారు. తన గాత్రంతో పాటలు, పద్యాలతో ఊరూరు తిరిగి ప్రజల్లో ఉన్న మూఢ నమ్మకాలను పోగొట్టే విధంగా కళాత్మక గానాలను ఆలపించారన్నారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును విగ్రహ సాధన కమిటీ సభ్యులు కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు, తిరుమల తిరుపతి కురుబ సంఘం అధ్యక్షులు మంగిరి రెడ్డప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో తిరుమల తిరుపతి కురుబ సంఘం నాయకులు గుండ్లూరు శ్రీనివాసులు, రెడ్డి కుమార్ గౌడ్, రిటైర్డ్ డిఎస్పి పోతప్ప, డివి రమణ,రఘురామ్, వెంకటప్ప, శ్యామంతుల రమణ,శంకరయ్య, హరినాథ్, మద్దిగిరి నాగ సుబ్బయ్య, చెర్లోపల్లి మల్లయ్య, రెడ్డిశేఖర్, డి. పోతయ్య, ఆవుల రవీంద్ర, పోతాని సుధాకర్, ఆవుల మల్లికార్జున, టి.రవీంద్ర, బి.శ్రీనివాసులు,కె, రామాంజులు, బిల్లా మహేంద్ర, విగ్రహ సాధన సమితి సభ్యులు పాల్గున్నారు.

# దక్షిణాదిపై కేంద్రం వివక్ష

### భగత్ సింగ్ వర్ధంతి, డాక్టర్ అంబేద్కర్ జయంతి సాక్షిగా ప్రజాస్వామ్య పరిరక్షణకోసం నినదిద్దాం

### సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం




**సుజాతనగర్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** భిన్న సంస్కృతులు, భిన్న జాతులు, భాషలు, మతాలు కార్భర్ల 147 కోట్ల మంది భారతీయులను ఒక్కతాటిపైకి తెచ్చిన మన రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పాలనా సాగిస్తోందని,పార్లమెంటులో ఉన్న మందబలంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర సర్కారుపై ప్రజలు తిరగబడితేనే ప్రజాస్వామ్యం రక్షించబడుతుంది సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుంచి ఏప్రిల్ 14 డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వరకు సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన దేశవ్యాపిత నిరసనల%% పిలుపులో భాగంగా సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం కేంద్రంలో పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, సర్దార్ భగత్ సింగ్ చిత్రపాతాలతో మండల కేంద్రంలో భారీ ప్రదర్శని నిర్వహించిన అనంతరం మానవాహారం చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ కులం కన్న దేశం మిన్న అని భావించిన భగత్ సింగ్ త్రయం లాంటి అనేక మంది దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేశారని, స్వేచ్ఛాయుత భారతావనికి దేశం గర్వించదగ్గ రాజ్యాంగాని డాక్టర్ అంబేద్కర్ అందించాడని అన్నారు. త్యాగధనుల ఆశయాలకు తూట్లు పొడుస్తూ, రాజ్యాంగాన్ని స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ బిజెపి వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఎండగట్టాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడ్డాయని, ప్రశ్నించిన వారిని నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సిబిఐ, ఈడీ, ఎన్నికల సంఘం తదితర రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తూ దక్షిణాది రాష్ట్రాలపై వివక్షత ప్రదర్శిస్తున్నారన్నారు. సవత్సరానికి కోటి ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలకు, మహిళలపై దాడులు ప్రమాదకర పరిస్థితుకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గి దేశ సార్వభౌమత్వాన్ని మంటగలుపుతున్నారని, దేశంలోని సహజవనరులను, ప్రభుత్వ సంస్థలను, వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు దారాదత్తం చేస్తూ పేద, మధ్యతరగతి వర్గాలను రోడ్డుపాలు చేస్తున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను సైతం యాజమాన్యాలకు అనుకూలంగా మార్చే దుశ్చర్యాలకు కేంద్రం పూనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజలు అప్రమత్తమై కేంద్ర చర్యలను తిప్పికొట్టి దేశాన్ని బిజెపి నుంచి రక్షించుకోవాలను కోరారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అహర్నిశలు శ్రమిస్తున్నారని, అయన కృషికి రాజకీయాలకు అతీతంగా సహరించాలని, కొందరు రాజకీయ కుట్రలకు పాల్పడుతున్నారని వారికి ప్రజలే తగిన రీతిలో బుద్ధి చెపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, వాసిరెడ్డి మురళి, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎమ్ ధనలక్ష్మి, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, కె రత్నకుమారి, తాళ్ల వెంకటేశ్వర్ రావు, నాయకులు ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల రమేష్, టి పాపారావు, గణేష్, గోవిందు, ఉపేందర్, దుర్గ, మల్లేష్, రసూల్, అంకూస్, కొమారి కృష్ణ, మురళి, సాపావట్ రవి, మాన్యా తదితరులు పాల్గొన్నార.



శంషాబాద్ జీఎంఆర్ ఏరినా ఫంక్షన్ హాల్లో శనివారం జరిగిన బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ పద్మ కుమారుడు నరేన్, మౌనికల వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా సీఎం నూతన దంపతులకు పూల బొకే అందజేసి ఆశీర్వదించారు.

– అంబర్ పేట్ ఏప్రిల్ 12(నిఘా న్యూస్):

# దేవరయాంజాల్‌లో సీతారాముల బ్రహ్మోత్సవాలు



**శామీర్‌పేట, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ శ్రీ సీతారామ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నానీ), ధర్మకర్తలు ఎల్లెంకి భారతి, నానిగళ్ళ హరి గోపాల్, వలందాసు మురళి గౌడ్, గుడిసెని హరికృష్ణ, భీమిడి సంజీవరెడ్డి (కొండల్ రెడ్డి), తూంకుంట జగదీష్ గౌడ్, దేవస్థానం అర్చకులు, ఎక్స్ అఫీషియో మెంబర్ కందాళ సీతారామచార్యులు ఆధ్వర్యంలో రాత్రి జాతర శనివారం తెల్లవారు జామున స్వామి వారి విమాన రథోత్సవం ఊరేగింపు నిర్వహించారు. అదేవిధంగా చక్రతీర్థం, పూర్ణాహుతి చేపట్టారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, టిపిసీసీ కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, శామీర్ పేట్ మాజీ యంపీపీ నాలిక యాదగిరి, దేవరయాంజాల్ మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వలందాసు సునీత లక్ష్మి,దేవస్థానం మాజీ చైర్మన్ పన్నాల సుధాకర్ రెడ్డి, జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పట్నం నర్సింహారెడ్డి, పలువురు మాజీ సర్పంచ్లు, మాజీ యంపిటిసిలు, మాజీ ఉప సర్పంచ్లు, మాజీ వార్డు సభ్యులు, మాజీ ధర్మకర్తలు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామ స్వామి వారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా కెప్టెన్ రాజారెడ్డి ఉద్యాన వనం వార్షికోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి ఎంపీ ఈటల, కార్పొరేటర్ చేతన**





**హబ్సిగూడ, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** హబ్సిగూడ డివిజన్ రవీంద్ర నగర్ లోని కెప్టెన్ రాజారెడ్డి ఉద్యానవనం 10 వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి, కెప్టెన్ కల్నల్,రఘుప్రసాద్ విచ్చేశారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన పలు ఆటల పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఉద్యానవనం అభివృద్ధికి తగిన సహకార అందిస్తామని ఎంపీ ఈటల పేర్కొన్నారు. ఉద్యానవనాన్ని చక్కగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవనం అధ్యక్షులు రుద్ర శేఖర్ ,ప్రధాన కార్యదర్శి అన్నెం రాఘవరెడ్డి , జైపాల్ రెడ్డి, పార్క్ కార్యవర్గ సభ్యులు బిజెపి నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితుల పట్ల.. కొనసాగుతున్న వివక్ష

- బర్కత్ పుర డిపోలో మహిళ అటెండర్, స్వీపర్లను వేధించిన డిపో మేనేజర్
- వేధింపులపై ప్రశ్నించినందుకు ఉద్యోగాల తొలగింపు



**అంబర్‌పేట, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** సమాజంలో దళితుల పట్ల ఇంకా వివక్షత కొనసాగుతునే ఉంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్నత పదవుల్లో కొన సాగుతున్న అగ్రవర్ణాలకు చెందిన ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బందిపై కుల వివక్షతను ప్రదర్శిస్తూనే ఉన్నారు. హైదరాబాద్ నగరంలోని బర్కత్ పుర ఆర్టీసీ డిపోలో జరిగిన ఘటన దీనికి ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ఆర్టీసీ డిపో మేనేజర్ గా వ్యవహరిస్తున్న అగ్రవర్ణానికి చెందిన మహిళ అధికారిని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మహిళ సిబ్బందిపై కుల దురంకారాన్ని ప్రదర్శించి వారిని ఆకారణంగా ఉద్యోగాల నుంచి తొలగించి వారికి ఉపాధి లేకుండా చేసింది. బర్కత్ పుర డిపోలో అటెండర్‌గా పనిచేసే ఉద్యోగం నుంచి తొలగించబడిన బాధితురాలు సుమిత్ర శనివారం "నిఘాన్యూస్"తో మాట్లాడుతూ తనకు జరిగిన అన్యాయాన్ని వెల్లబోసుకుంది. బాగ్ అంబర్ పేట్ ఆర్కే నగర్‌కు చెందిన దళితురాలినైన తాను గత ఆరేళ్లుగా బర్కత్ పుర డిపోలో అటెండర్‌గా పనిచేస్తున్నానని ఆమె తెలిపింది. తనతో పాటు నాగ మల్లేశ్వరి, రుక్మిణిలు పదేళ్లుగా అక్కడే స్వీపర్లుగా పనిచేస్తున్నారని ఆమె పేర్కొంది. గత కొన్ని ఏళ్లుగా పనిచేస్తున్న తమను గతంలో ఇక్కడ డిపో మేనేజర్లుగా పనిచేసిన అధికారులు ఎంతో మంచిగా చూసుకున్నారని తెలిపింది. ఇప్పటివరకు తమపై ఎలాంటి అభియోగాలు లేవని చెప్పింది. 8 నెలల క్రితం ఈ డిపో మేనేజర్ మంజుల రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి తమకు కష్టాలు ప్రారంభమయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. వచ్చిన నాటి నుండి డిఎం మంజులారెడ్డి దళిత వర్గానికి చెందిన తమను వేధించడమే పనిగా పెట్టుకుందని ఆమె ఆరోపించింది. తాము డిపోలో డ్యూటీ చేయడంతో పాటు మంజులారెడ్డి పిల్లల సంరక్షణ బాధ్యతలతో పాటు సొంత పనులను కూడా చేయించిందని సుమిత్ర కన్నీటి పర్యంతమైంది. చివరకు తమతో డిఎం మరుగుదొడ్లను సైతం కడిగించిందని ఆమె వాపోయింది. తాము మంచి బట్టలు కట్టుకుంటే డిఎం సహించేది కాదని తన చెప్పులు కుట్టించుకు రమ్మని బయటకు పంపేదని, చివరకు జామకాయలు తిని కింద ఉమ్మి వేసి దానిని తమతో తుడిపించిందని సుమిత్ర కన్నీటి పర్యంతమైంది. తమకు జరిగిన అన్యాయాన్ని శుక్రవారం ఆర్ఎంఓ సుచరితను కలిసి చెబుదామని వెళ్తే ఆమె కూడా పట్టించుకోవడంలేదని బాధితురాలు వాపోయింది. ఉద్యోగాల విషయం మీ కాంట్రాక్టర్‌ను అడగాలంటూ ఆర్ఎంఓ ఉచిత సలహా ఇచ్చారని తెలిపింది. దళిత వర్గానికి చెందిన వారం కావడం వల్లనే తమ పట్ల ఆర్టీసీ అధికారులు చిన్నచూపు చూస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ప్రభుత్వ పెద్దలు, ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి తమను ఉద్యోగాల్లోకి తీసుకొని, భవిష్యత్తులో తమపై ఎలాంటి వేధింపులు లేకుండా చూడాలని సుమిత్ర విజ్ఞప్తి చేసింది. లేని పక్షంలో న్యాయపోరాటం చేస్తానని ఆమె పేర్కొంది.

# చిన్నారుల మృతి కలచి వేసింది

- బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం
- ముక్కా రూపానంద రెడ్డి, అరవ శ్రీధర్





**రైల్వే కోడూరు, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** చిట్వేల్ మండలం, ఎం.రాచపల్లిలో చోటుచేసుకున్న దురదృష్టకర ఘటనపై రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు అరవ శ్రీధర్ అపారమైన విషాదాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులు చొక్కా రాజు దేవా (7) , చొక్కా రాజు జయ (7), రెడ్డిచెర్ల యశ్వంత్ (7) నీటి కుంటలో ప్రమాదవశాత్తూ మృతి చెందిన విషాదకర సంఘటన తో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఆడుకుంటూ నీటి కుంటలోకి వెళ్లిన ముగ్గురు చిన్నారులు లోతు ఊహించని స్థాయిలో ఉండటంతో మునిగి ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని అన్నారు. వెంటనే గ్రామస్థులు స్పందించి ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే వారు మరణించారని డాక్టర్లు ధృవీకరించారని తెలిపారు. చిన్నారుల జీవితాలు అర్ధాంతరంగా కోల్పోవడం ఊహించని విషాదమని అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించి, వారి వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆ పిల్లల పార్థివ దేహాలను సందర్శించిన ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ముగ్గురు కార్మికుల దుర్మరణం

- ముద్దుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా
- బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బత్తుల హామీ







**కోరుకొండ, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** కరెంట్ షాక్‌తో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున సంబంధిత అధికారులతో మాట్లాడి ఒక్కో కుటుంబానికి 5లక్షల రూపాయలు నష్టపరిహారం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, కాపవరం గ్రామ సమీపంలో ఉన్న గణపతి రైస్ మిల్లు లో శనివారం ఉదయం ధాన్యం లోడ్ చేసే కన్వర్టర్ బెల్ట్ తీసుకెళ్తుండుగా ప్రమాదవశాత్తు 11కేవి విద్యుత్ వైర్లు తగిలి విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే జాజుల వెంకటేశ్వరరావు ఆకుల శ్రీరాములు అన్నవరం సత్యనారాయణ ముగ్గురు ప్రాణాలు విడిచారానే విషయం తెలియగానే తీవ్ర దిగ్భ్రాంతికి లోనై హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని, ప్రమాదం జరిగిన విధానాన్ని క్షుణ్ణంగా తెలుసుకుని మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్టకాలంలో మనోధైర్యంతో ఉండాలని, ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగా ఆ కుటుంబాలకు అన్ని విధాల భవిష్యత్తులో అండగా ఉంటామని తెలియజేస్తూ విను వెంటనే. సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రభుత్వం తరపునుంచి మృతుడు కుటుంబానికి ఒక్కొక్కరికి 5 లక్షలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని, అలానే రైస్ మిల్ యాజమాన్యం ద్వారా బాధితు కుటుంబాలకు ఒక్కొక్కరికి 15 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని పెద్దల సమక్షంలో నిర్ణయించడం జరిగింది, దానికి యాజమాన్యం అంగీకరించిందని రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ తెలియజేశారు.



# చేపల వేటపై 61రోజుల నిషేధం

**విశాఖపట్నం, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** సముద్ర మత్స్య సంపదను రక్షించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేకనైజ్డ్ వాటర్ బోట్ల ద్వారా చేపల వేట పై నిషేధం విధిస్తూ మత్స్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు మొత్తం 61 రోజులపాటు సముద్ర జలాల్లో చేపల వేట నిషేధం అమలులో ఉంటుందని విశాఖ మత్యశాఖ అధికారులు శనివారం తెలిపారు. ఈ మేరకు మత్స్యశాఖ ఆదేశాలు జారీ చేసింది.నిషేధ కాలంలో మత్స్యకారులు సముద్రంలో వేట వేయకూడదని స్పష్టం చేసింది.

# కార్మిక శాఖకు మంత్రి లేక పోవడం దుర దృష్టకరం

**కార్మిక శాఖ మంత్రిని నియమించాలి సిఐటియు నేతల డిమాండ్**



**ఉప్పల్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖ మంత్రిని నియమించాలని సిఐటియు మేడ్చల్ జిల్లా కార్యదర్శి జె చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఇసుక అన్లోడింగ్ కార్మికుల సమావేశం ఉప్పల్ లో జరిగింది. ఈ సందర్భంగా వారికి భవన నిర్మాణ ఇన్సూరెన్స్ కార్డులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రశేఖర్, సిఐటియు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె. వెంకన్నలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమ పథకాలను పెంచాలని సక్రమంగా వాటిని అమలు చేయాలని సంక్షేమ నిధులను దారి మళ్లించకుండా భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగారం పట్టాభి రామయ్య తదితర కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్.కృష్ణయ్యకు పూలే ఎక్సలెన్సీ అవార్డు ప్రధానం





**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నిఘా న్యూస్):** బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల పిల్లలు చదువుకోసం కృషి చేస్తున్న ఆర్.కృష్ణయ్యకు 'మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సలెన్సీ అవార్డు–2025'తో పాటు రూ.1,01116 నగదును ఓయూ ప్రొఫెసర్ డాక్టర్ మొహమ్మద్ అక్తర్ అలీ చేతుల మీదుగా అందజేసినట్లు తెలంగాణ మేధావుల పోరాట రాష్ట్ర అధ్యకులు డా.రాజ్ నారాయణ్ ముదిరాజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య 40 ఏళ్లు పోరాడి 2000 జీవోలు తెచ్చారన్నారు. నేడు బీసీలు చదువుతున్నారంటే కృష్ణయ్య పోరాడి 1500 గురుకుల పాఠశాలలు పెట్టించడం వల్లనే అన్నారు. అందులో ఎనిమిది లక్షల మంది ఉచితంగా చదువుతున్నారన్నారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ చదువు అనే ఆయుధంతో సమాజంలో గుర్తింపు గౌరవం సాధించడంలో జ్యోతిరావు పూలేను నేటి విద్యార్థులు యువకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముత్యం వెంకన్న గౌడ్, జి వేణుగోపాల్, బి.సూర్య, కె.జానకిరామ్, డాక్టర్ శోభారాణి, ఎస్.రామ రామకృష్ణ శాస్త్రి, బీసీ యువజన విద్యార్థి మహిళ ఉద్యోగ సంఘాల నాయకులు ఆర్.కృష్ణయ్యను శాలువా, పూల పూలమాల, జ్ఞాపకతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఫలించిన అఖిలపక్షం ఉద్యమం

- దిగివచ్చిన రైల్వే అధికారులు
- మూడు అడుగుల దారి ఇచ్చేందుకు అంగీకరించిన రైల్వే అధికారులు



**మధిర, ఏప్రిల్ 12(నిఘా న్యూస్):** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల మద్దతు ఉద్యమం చేపట్టిన అఖిలపక్షం నాయకులు ఎట్టకేలకు విజయం సాధించారు. నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన మధిర పట్టణంలో నడిబొడ్డున రైల్వే గేటు ఉంది. ఈ ప్రాంతంలో 2006లో రైల్వే బ్రిడ్జి నిర్మించారు. దీంతో మధిర పట్టణం రెండుగా చీలిపోయింది. పాద చారులు మాత్రం పాత రైల్వే గేట్ నుండే పట్టాల మీద నుండి రాకపోకలు కొనసాగిస్తున్నారు. మధిరలో మూడో రైల్వే లైన్ నిర్మిస్తున్న తరుణంలో రైల్వే గేటు వద్ద గోడ కట్టేందుకు వారం రోజుల క్రితం రైల్వే అధికారులు ప్రయత్నాలు చేశారు. దీంతో వ్యాపారులు ప్రజలు అఖిలపక్షం నాయకులు రంగంలోకి దిగి రైల్వే గేటు వద్ద టెంటు వేసి మూడు రోజులు పాటు నిరసన వ్యక్తం చేశారు. రైల్వే గేటు వద్ద గోడ నిర్మిస్తే మధిర ప్రధాన రహదారిలో నిర్వహిస్తున్న వ్యాపార రంగానికి తీవ్రంగా నష్టం జరుగుతుంది. అంతేకాకుండా అనేక మంది చిరు వ్యాపారులు జీవనం కూడా దెబ్బ తినే అవకాశం ఉంది. వీటన్నిటిని గమనించిన అఖిలపక్షం నాయకులు రైల్వే గేట్ వద్ద దారి ఉంచాల్సిందే అని నిరసన చేపట్టారు. ఉద్యమం ఉధృతాన్ని గమనించిన రైల్వే అధికారులు ప్రజల అవసరాల మేరకు దారి ఇచ్చేందుకు అంగీకరించారు. అంతేకాకుండా అఖిల పక్షం నాయకులు వద్దకు మధిర రైల్వే ఏఈ సుబ్రహ్మణ్యేశ్వరరావుని పంపించి మూడు అడుగుల నడకదారి ఇచ్చేందుకు రైల్వే అధికారులు చెప్పిన విషయాన్ని అఖిలపక్షం నేతలకు వివరించారు. దీంతో అఖిలపక్షం నాయకులు నిరసన కార్యక్రమాన్ని విరమించారు. శనివారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో అధికార పార్టీ నుండి మండల,పట్టణ, కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా, ప్రతిపక్ష బీఆర్ఎస్ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, వైవి అప్పారావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు,సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, శీలం నరసింహారావు, పడికంటి మురళి, టిడిపి పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com